# ఘనంగా గోదావరి నది హారతి




2 లో


సూర్య
దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 14 | మార్చి | 2025 | పేజీలు : 19




# ఆనందంగా... ఆడేద్దాం



రంగుల పండుగకు ఉమ్మడి జిల్లా వాసులు సిద్ధం

కలర్స్ కొనుగోలులో నిమగ్నం

సహజ రంగులు మాయం

మార్కెట్లో రసాయన కలర్స్ ప్రత్యేకం

నేడే హోలీ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 13, మేజర్ న్యూస్ సూర్య...

నేటి రంగుల పండుగను ఘనంగా జరుపుకునేందుకు ఉమ్మడి జిల్లా వాసులు సిద్దమ య్యారు. కులమత లింగ వయో బేధాలు లేకుండా పేద, ధనిక, మధ్య తరగతి అనే భేద భావం లేకుండా ప్రజలంతా ఆనందోత్సవాలతో జరుపుకునే పండుగ హోలీ. హోలీని పురస్కరించుకొని కలర్స్ కొనుగోలులో యువత నిమగ్నమైనారు. ఉమ్మడి జిల్లా లో హోలీ పండుగ వచ్చిందంటే చాలు జిల్లాల వ్యాప్తంగా వీధులన్నీ ఇంద్రధనస్సు ను తలపిస్తాయి. పట్నం, పల్లెలు ఏకమై తీరొక్క రంగులతో యువత చేసుకునే వేడుకలు మిగతా 2లో..



2 లో

సంప్రదాయ పద్ధతుల్లో

## హోలీ జరుపుకోవాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

## భర్త హత్య కోసం భార్య రూ.10 లక్షల డీల్ ..!

నర్సంపేట రూరల్ సుపారీ హత్య పథకం

ముఠా సభ్యుడి అత్యాశతో ప్లాన్ లీక్

పోలీసుల అదుపులో నిందితులు?

2 లో



5 లో

## నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం

800 కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చా

స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## టైరు పగిలి బోల్తా పడిన కారు

ఇద్దరు వృద్ధుల దుర్మరణం 2లో..



## పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలి

తెలంగాణ రాష్ట్ర డిజిపికి మెమోరాండం

అందజేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



2 లో


# ఆనందంగా... ఆడేద్దాం

మొదటి పేజీ తరువాయి..

అంబరాన్నంటుతాయి. అటు సంప్రదాయ పండుగగాను... ఇటు యువత ఆకర్షించే సందడి సంతోషాలకు నెలవైన హోలీని ఘనంగా జరుపుకోవడానికి ఉమ్మడి జిల్లావాసులు సిద్ధం అయ్యారు. హోలీ అంటే అగ్ని అని , అగ్రితో పునీతమైంది అని అర్థం. ఈ హోళీనే కాముని పున్నం , డోలికోత్సవం, రంగుల పండుగ అని పిలుస్తారు. వసంత రుతువుకు స్వాగతం పలుకుతూ చేసుకునే పండుగ కాబట్టి దీనిని వసంతోత్సవం అని కూడా అంటారు.

### ఘనంగా కామదహనం...

హోలీ వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా






కామదహనం నిర్వహించారు. జిల్లా కేంద్రాలతో పాటు పట్టణాలు, గ్రామాల్లోని చౌరస్తాల వద్ద పూజలు చేసి కామదహనం చేశారు. శుక్రవారం హోలీ సంబరాలు నిర్వహించనున్నారు.



## సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకోవాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, మార్చి 13, మేజర్ న్యూస్ సూర్య: సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాసి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని అన్నారు. హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించ బడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు

## ఘనంగా గోదావరి నది హారతి

కాళేశ్వరం మార్చి 13(మేజర్ న్యూస్ సూర్య ): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం క్షేత్రంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజున గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహించుట జరుగుచున్నది. అందులో భాగంగా ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలు నడుమ భక్తులతో త్రివేణి సంగమ తీరానికి చేరుకున్న అర్చక బృందం వేద మంత్రోచ్చారణాల తో గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, కాలేశ్వరం గ్రామస్తులు ,భక్తులు, మహిళలు, పాల్గొన్నారు.

## నూతన సిపి సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, మార్చి 13, మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ పోలీస్ కమిషనర్ గా సన్ ప్రీత్ సింగ్ బాధ్యతలు స్వీకరించగా గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన సిపి సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## భర్త హత్య కోసం భార్య రూ.10 లక్షల డీల్ ..!

నర్సంపేట, మార్చి 13, మేజర్ న్యూస్ (సూర్య): తాళీ కట్టుకున్న భర్తను కడతీర్చేందుకు ఓ భార్య వేసిన స్కెచ్ నర్సంపేట నియోజక వర్గంలో సంచలనం రేపుతోంది. ఈ మధ్య వరంగల్ లో ఒక డాక్టర్ పాశవిక హత్య సంఘటన మరువక ముందే నర్సంపేట మండలానికి చెందిన ఒక బ్యాంక్ ఉద్యోగిపై హత్యకు పెద్ద మొత్తంలో సుపారీ అందజేయడం కలకలం రేపుతోంది. నర్సంపేట మండలం ఆకులతండా గ్రామానికి చెందిన ఒక యువకుడు హైదరాబాద్ లోని ఓ ప్రభుత్వ రంగ బ్యాంకులో పీ.ఓ గా విధులు నిర్వహిస్తున్నాడు. గత ఏడేళ్ల కిందట నర్సంపేట పట్టణానికి కూత వేటు దూరంలో గల గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిగింది. వీరికి ఒక పాప ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా కొన్ని రోజుల కిందట సదరు బ్యాంక్ ఉద్యోగికి ఒక ఆగంతకుడు కాల్ చేసి రూ.3 లక్షలు డబ్బులు ఇస్తే నీకు విలువైన సమాచారం ఇస్తానని ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మొదట పట్టించుకోకున్నా తరవాత అతను చెప్పిన విషయాలు చూసి కంగారు పడ్డాడు. విషయం కుటుంబ సభ్యులకు చెప్పడంతో భయపడిన కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించినట్లు విశ్వసనీయ సమాచారం. అనంతరం సదరు కాల్ చేసిన యువకున్ని ట్రాప్ చేసి విచారణ చేపట్టడంతో అసలు విషయం బయటికి వచ్చినట్లు తెలుస్తోంది. సదరు మహిళ తన భర్త హత్యకోసం రూ.10లక్షల డీల్ ఇచ్చినట్లు బయటపడింది. ఇందులో ఒక్కొక్కరికి రూ.20వేలు మొదటి దఫాగా చెల్లించినట్లు సైతం ఒప్పుకున్నట్లు సమాచారం. ఇందులో ఆకుల తండాకు చెందిన ఒక యువకుడు ప్రధాన భూమిక పోషించినట్లు విచారణలో తేటతెల్లమైంది. సదరు యువకుడు ఇచ్చిన సమాచారంతో తొర్రూరు కి చెందిన ఒకరిని, రాయపర్తికి చెందిన ఒకరిని, మహేశ్వరం గ్రామానికి చెందిన మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. ఇందులో అతని భార్య సహా నలుగురు యువకులు పథకం పన్నినట్లు గుర్తించారు. హోలీ పండగ లోపు సదరు బ్యాంక్ ఉద్యోగిని హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ఈ ఘటనకు సంబంధించి బాధితులు నర్సంపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పోలీసులను సంప్రదించగా ఘటనకు సంబంధించి ఫిర్యాదును ధ్రువీకరించారు. పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పడం గమనార్హం.

## పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రాష్ట్ర డిజిపికి మెమోరాండం అందజేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, మార్చి 13 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా, కొత్తగా ఏర్పాటు జరుతున్న కాలనీల కోసం నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ని కోరారు. హైదరాబాద్ లో గురువారం ఎమ్మెల్యే నాయిని డిజిపిని మర్యాద పూర్వకంగా కలిసి మెమోరాండం అందజేసిన అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల భద్రత దృష్ట్యా శాయంపేట ,వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని,ట్రాఫిక్ ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కే యూ సి పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకు సంబదించి స్థానిక శాసన సభ్యుడిగా ప్రజా అవసరాల దృష్ట్యా శాయంపేట ,వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్, కే యు సి పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే లేఖపై డీజీపీ సానుకూలంగా స్పందించారు.

## టైరు పగిలి బోల్తా పడిన కారు

### ఇద్దరు వృద్ధుల దుర్మరణం.... ముగ్గురికి స్వల్ప గాయాలు

### దశదినకర్మకు హాజరై తిరిగి వస్తుండగా ప్రమాదం

### ఖానాపూర్ మండలంలో ఘటన



నర్సంపేట (ఖానాపురం) , మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య: టైరు పగిలి కారు అదుపు తప్పి బోల్తా పడిన సంఘటనలో ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. ఈ ఘటన ఖానాపూర్ మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రఘుపతి, బాధితుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ ప్రాంతానికి చెందిన అక్కాచెల్లెలు ఏసిరెడ్డి యశోద(80), బోలుకొట్టు మాణిక్యమ్మ (78) తమ పిల్లలతో కలిసి మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో పందుల ఇంట్లో జరిగిన దశదినకర్మకు హాజరయ్యారు. కారులో తిరిగి వస్తుండగా ఖానాపురం మండలం బుధరావుపేట శివారు అయినపల్లి పెట్రోల్ బంక్ వద్దకు రాగానే టైరు పగిలి బోల్తా పడింది. ఈ ఘటనలో యశోదమ్మ, మాణిక్యమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. యశోద కుమారుడు రమేష్ కారు నడుపుతుండగా, మాణిక్యమ్మ కుమారుడు హరీష్, కూతురు అనిత కారులో ఉన్నారు. వీరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



## పున్నేల్ క్రాస్ రోడ్ వద్ద రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలి

ఐనవోలు సూర్య న్యూస్ (మర్చి 13): ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానముకు ఎంతోమంది భక్తులు వివిధ జిల్లాల నుండి వివిధ రాష్ట్రాల నుండి రావడం,మరియు సూర్యాపేట ఖమ్మం నల్గొండ నుండి భక్తులు వస్తారు, గతంలో టికెట్ ఇష్యూ అనగా మామ్నూర్ వరకు టికెట్టు ఇచ్చి పున్నెల్ క్రాస్ రోడ్ వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఉండేది, నేడు అది తీసివేయడం భక్తులకు ఇబ్బంది కలుగుతుంది,కావున ఆర్టీసీ ఆర్ఎం మరియు డిఎం స్పందించి భక్తుల కోర్కెలను తీరుస్తారని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

## ఎంజీఎం పాఠశాలలో ముందస్తు హోళి సంబురాలు



గణపురం రూరల్ మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో గురువారం ముందస్తు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల రంగులు పూలతో విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ హోళి పండుగను భారతదేశ ప్రజలు ప్రతి ఏటా పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు జరుపుకుంటారని హోళి అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని, ఈరోజు రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోళి కి ముందు రోజు కాముని దహనం పేరుతో చలిమంటలు వేయడం ఆనవాయితీ అని, సుఖం, దుఃఖం, సంతోషం, విచారం వీటన్నింటి మేలు కలయికే మన ఈ రంగుల జీవితమని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు




### కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు ఏర్పాటు చేయాలి

### యాసంగి సన్నాహక సమావేశంలో అధికారులకు అదనపు కలెక్టర్ సూచన



ములుగు, సూర్యప్రతినిధి మార్చి 13 (మేజర్ న్యూస్) : యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి అధ్యక్షతన యాసంగి 2024 – 25 కాలము సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కాంట, టార్పాలిన్లు, మంచినీరు ప్రతి కొనుగోలు కేంద్రం నందు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ కూడా అందుబాటులో ఉండవలసిందిగా సంబంధిత శాఖ అధికారులకు, స్టేట్ హోల్డర్స్ కు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రంలో సదుపాయాలను కల్పించవలసిందిగా ఆదేశించినారు. ఎఫ్ ఏ క్యూ ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి మిల్లు ట్యాగ్ చేయబడిన రైస్ మిల్లు పంపవలసిందిగా ఆదేశించారు. ఇందులో వరి కొనుగోలు సేకరణలో భాగస్వాములైన, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పౌర సరఫరాధికారి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాల సంస్థ ములుగు, డిస్టిక్ కోపరేటివ్ ఆఫీసర్, డిస్టిక్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్, మేనేజర్ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్, హార్టికల్చర్ ఆఫీసర్, డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్, ఎఫ్సిఐ మేనేజర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు, ప్రతినిధులు హాజరయ్యారు.

## వీధి కుక్కల భయంతో గ్రామ ప్రజలు



ఐనవోలు( మార్చి 13) సూర్య న్యూస్: ఐనవోలు మండల కేంద్రంలో ఎటు చూసిన,వీధి కుక్కలకు వెంట్రుకల కుదుళ్లను మరియు చర్మాన్ని పురుగులు ప్రభావితం చేయడం వల్ల కలిగే చర్మ ,వింత వ్యాధి సోకి. ఈ వ్యాధి ద్వారా, మనుషులకు సోకుతుందని గ్రామ ప్రజలు భయ ఆందోనాలకు గురుతున్నారు,ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు మరియు గ్రామ పంచాయితీ అధికారులు వెంటనే స్పందించి చర్య తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## కొడవటంచ జాతరకి ప్రత్యేక బస్సులు

### ప్రజలకు అందుబాటులో టోల్ ఫ్రీ నెంబర్

### భూపాలపల్లి డిపో మేనేజర్ సింధు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 13 మేజర్ న్యూస్:రేగొండ మండలం కొడవటంచలో ఈనెల 14, 15, తేదీల్లో కొడవటంచ దేవ స్థానంలో జరిగే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే జాతరకు పరకాల, భూపాలపల్లి నుండి ప్రత్యేకంగా బస్సు లు నడపనున్నట్లు భూపాలపల్లి డిపో మేనేజర్ ఏ .ఇందు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొడవటంచ ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని బట్టి బస్సులు నడిపిస్తామన్నారు. భూపాలపల్లి బస్ స్టేషన్ లో ఎంక్వయిరీ నెంబర్ 7382854256 అందుబాటులో ఉంటుందని . ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలి : సిడిఎంఏ డా. టి కే శ్రీదేవి

**పన్ను మాఫీ, తగ్గింపు వడ్డీ రాయితీ రిబేట్ అవకాశాలు ఉండవని పన్నులు చెల్లించాలన్న సిడిఎంఏ**

**రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్లు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహణ**

**బల్దియా ప్రధాన కార్యాలయం నుండి పాల్గొన్న కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**



వరంగల్ టౌన్ ,మార్చి 13, మేజర్ న్యూస్ సూర్య: పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలని సిడిఎంఏ డా. టి కే శ్రీదేవి అన్నారు.గురువారం రాష్ట్రవ్యాప్త మున్సిపల్ కమిషనర్లు అధికారులతో హైదరాబాద్ నుండి పన్ను వసూళ్ల పురోగతి పై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో సి డి ఎం ఏ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయం నుండి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే పాల్గొని ఇప్పటివరకూ జరిగిన పన్ను వసూళ్ల పురోగతిని సి డి ఎం ఏ కు వివరించారు. ఈ సందర్భంగా సి డి ఎం ఏ మాట్లాడుతూ మార్చి 31 లోగా 100 శాతం పన్ను వసూళ్ల జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రణాళిక బద్ధం గా వ్యవహరించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ నగర వాసులు విధి గా పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్ను మాఫీ తగ్గింపు, వడ్డీ రాయితీ, రిబెట్ అవకాశాలు ఉండవని సిడిఎంఏ స్పష్టం చేశారని అన్నారు. నగర ప్రజలు వెంటనే పన్నులు చెల్లించాలని, సుదీర్ఘ కాలం గా పన్నులు చెల్లించని వారికి ఇప్పటికే అధికారులు సిబ్బంది రెడ్ నోటీసులు అందజేశారని వెంటనే పన్నులు చెల్లించాలని లేని యెడల 48 గంటలలో రెసిడెన్షియల్, కమర్షియల్ సంబంధించిన ప్రాపర్టీ లను అధికారులు జప్తు చేస్తారని తెలిపారు. గృహ యజమానులు పన్నులు చెల్లించి సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ రవీందర్ యాదవ్, ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, మార్చి 13 ,మేజర్ న్యూస్ సూర్య: ఇంటర్మీడియట్ , పదో తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ హంటర్ రోడ్డు లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంట ర్మీడియట్ పరీక్షలు ఎలా రాస్తున్నారు, నీట్, ఎంసెట్ లకు దరఖాస్తు చేశారా అని కలెక్టర్ జూనియర్ కళాశాల విద్యార్థినులను అడిగి తెలుసు కున్నారు. అదేవిధంగా ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి క్లాసురూములకు వెళ్లి విద్యార్థునులతో కలెక్టర్ మాట్లాడారు. వార్షిక పరీక్షల సన్నద్ధత గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అందులో ఉన్న వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల గురించి అడిగి తెలుసు కున్నారు. ఎంసెట్, నీట్ పరీక్షల పుస్తకాలను కళాశాల విద్యార్థినులకు కలెక్టర్ అందజేశారు. వంట గది, స్టోర్ రూమ్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని, కూరలను పరిశీలించారు. విద్యార్థినులకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో అల్పాహారం, భోజనం, అందించే మెనూ చార్ట్ ను, విద్యార్థినులకు సంబంధించిన టాయిలెట్స్ ను పరిశీలించారు. పరీక్షలు రాస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థినులతో పాటు వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థినులతో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు బాగా సన్నద్ధమై ఫలితాల్లో మంచి మార్కులు సాధించి రాష్ట్రంలో జిల్లా పేరును నిలపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో మాట్లాడి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. యథాస్థానానికి పాఠశాల, కళాశాలను తరలించేందుకు అక్కడ కావాల్సిన వసతి సదుపాయల గురించి ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిని మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులకు కలెక్టర్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఇతర పరీక్ష సామాగ్రి అందజేశారు. పదో తరగతి హాల్ టికెట్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన రెవెన్యూ అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి



ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 13 (మేజర్ న్యూస్): కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఉన్న ఈవీఎం గోదాములను గురువారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోడౌన్ లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ఎన్నికల సంఘానికి సమగ్ర నివేదికను పంపిస్తున్నామని తెలిపారు. ఈవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోడౌన్ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవిఎం గదులను, అక్కడ భద్రత ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ భాస్కర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి



### అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

### ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులను నిర్వర్తించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మార్చి 13 ,మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న ఘనపూర్ (స్టేషన్) లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు కార్యక్రమంలో పాల్గొనే వీవీఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలని, సీఎం జిల్లాకు చేరుకున్న మొదలు నుంచి తిరిగి వెళ్లే వరకు ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు ఎవరెవరికి ఏ ఏ బాధ్యతలు అప్పగించారో వారు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. హెలీప్యాడ్ వద్ద అగ్నిమాపక యంత్రంతో సిబ్బంది, బ్యారికేడింగ్, అంబులెన్స్, ఆక్సిజన్ సిలిండర్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, స్టేజ్, పోడియమ్స్, ఫ్లెక్సీ, పార్కింగ్ వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టాలన్నారు.బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా తాగునీటి వసతి, మూత్రశాలలు, మజ్జిగ ప్యాకెట్ లు, అలాగే ప్రతి కంపార్ట్మెంట్ లలో ఇద్దరు ఏఎన్ఎంలను నియమించాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఆంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షిస్తూ పూర్తిచేయాలని పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్ర షా, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీపీఓ స్వరూప, డీఆర్డీఏ వసంత, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## మార్చి 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో

# సమావేశాలు పూర్తి చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

వరంగల్, మార్చి 13, మేజర్ న్యూస్ సూర్య: మార్చి 19 లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాల పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు.వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలని, నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు.ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాల పై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల



ప్రతినిధులతో మార్చి 19 లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలని, సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27 లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో, అదే విధంగా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. సమావేశంలో తహసిల్దార్లు సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం

### 800 కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చా

### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ మార్చి 13 (మేజర్ న్యూస్): నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులను మంజూరు తీసుకుని వచ్చానని స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ అధ్యక్షతన గురువారం సుస్మిత గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడారు. గడచిన ఏడాది కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ పనులకు శంకుస్థాపన చేయాల్సిందిగా పిలవడం జరిగిందని అన్నారు. ఈ బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొననున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మార్చి 16వ తేదీన నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్న దిన ప్రతి ఒక్కరు కార్యోన్ముఖులై ఖచ్చితంగా సభను విజయవంతం చేయాల్సిందిగా కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను





చూడలేక అనేకమంది అనేక రకాలుగా విమర్శలు చేస్తున్నారని అన్నారు. వారి విమర్శలు ఆకాశంపై ఉమ్మేసిన విధంగానే ఉన్నాయని అన్నారు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మండల స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహిస్తూ అభివృద్ధిని ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత ఎమ్మెల్యే గా తనపై ఉందని అన్నారు . అన్ని మండలాల్లో కనీస అవసరాలు తీర్చేందుకై కృషి చేస్తానని అన్నారు. ధర్మసాగర్ మండలం తనను గెలిపించిన దాంట్లో ముందు వరుసలో ఉందని అందుకోసం నిధులు, ప్రజా ప్రయోజన దృశ్య జనాభా దామాషా ప్రకారం మండలానికి సరిపడా నిధులు కేటాయిస్తామని ఆయన అన్నారు. ధర్మసాగర్ మండలంలోని అన్ని గ్రామాల్లో రాబోయే వేసవి కాలంలో శుద్ధమైన త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని రంగాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చించి 800 కోట్ల రూపాయలు మంజూరి తీసుకువచ్చామని ఆ పనుల కోసం ముఖ్యమంత్రిని ఆహ్వానించడం జరిగిందని ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, కమిటీ సభ్యులు బొడ్డు ప్రదీప్ కుమార్, చాడనరసింహారెడ్డి, మండల సర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపీపీ యాదగిరి, నాయకులు నాగరాజు, రాజగారి రఘు, మాజీ సర్పంచులు మునగాల యాకుబ్, మంద ఆరోగ్యం దివాకర్, రాజ్ కుమార్, పాషా, పింగిలి బాపురెడ్డి, జమాల్, శ్రీధర్,మొట్టయామిని ,కొంతంరాజ కొమ్రమ్మ,జాలిగాపు లక్ష్మి ,వనమాల తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య: హోళీ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలిపారు.రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయ బద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని కలెక్టర్ కోరారు.


## ట్రిపుల్ ఐటి క్యాంపస్

## ఏర్పాటు కోసం స్థల పరిశీలన



హనుమకొండ , మార్చి 13 ,మేజర్ న్యూస్ సూర్య: బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ప్రభుత్వ భూములను బాసర ట్రిపుల్ఐటీ ఇన్చార్జి వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, హైదరాబాద్ జేఎన్టీయూ విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్ జగత్ సింగ్, స్థానిక అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. బాసర ట్రిపుల్ఐటీ ఎక్స్టెన్షన్ క్యాంపస్ ఏర్పాటుకు స్థల పరిశీలనకు వచ్చిన ఇంచార్జ్ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ గోవర్ధన్, విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ లు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రావీణ్యను కలిసి ఎక్స్టెన్షన్ క్యాంపస్ స్థాపనకు కావలసిన భూమి ని గురించి వివరాలు తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటి క్యాంపస్ ఎక్స్టెన్షన్ ఏర్పాటుకు అనువుగా తొలుత యాభై ఎకరాల భూమి కావాలని ప్రతిపాదించగా , భవిష్యత్తు అవసరాల కోసం మరో 50 ఎకరాలు మొత్తం 100 ఎకరాల భూమి కేటాయించాలని బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ గోవర్ధన్, ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ లు ప్రాథమిక ప్రతిపాదనలను చేశారు. క్యాంపస్ ఏర్పాటు కోసం కావాల్సిన వంద ఎకరాల భూమి గురించిన వివరాలను కలెక్టర్ తో సమావేశమై వివరించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా



రేగొండ(కొత్తపల్లిగోరి),మార్చి 13, మేజర్ న్యూస్(సూర్య) : కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని చైతన్య భారతి విద్యాలయంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా డిఇఓగా హర్షవర్ధని, ప్రధానోపాధ్యాయునిగా రాజకుమార్ మరో 10 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీసేందుకు ఇలాంటివి ఉపకరిస్తాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌమ్య,స్వామి,నవీన్, మౌనిక పాల్గొన్నారు.

## మండల ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు జాటోతు శ్రీనివాస్ నాయక్



పర్వతగిరి (మార్చి 13 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండల ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ అభిమానులకు,గిరిజన సోదరులకు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులకు, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు,బూత్ కన్వీనర్లకు,కాంగ్రెస్ పార్టీ ఎన్ రోలర్ సోషల్ మీడియా మిత్రులకు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులకు, యూత్ కాంగ్రెస్ మహిళా, కాంగ్రెస్ ఎస్టీ సెల్,బీసీ సెల్, ఎస్సీ సెల్,సేవాదళ్,మైనార్టీ సెల్,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులకు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులకు,వివిధ హోదలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటూత్ శ్రీనివాస్ నాయక్ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల అధికారులకు,పోలీసు మిత్రులకు, లక్ట్రానిక్ మీడియా మిత్రులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాంతియుతంగా హోలీ పండుగ జరుపుకోవాలని కోరినారు.

## ఎన్.సి.సి తో విద్యార్థుల్లో ఐకమత్యం, క్రమశిక్షణ




గీసుగొండ మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య)జడ్పీహెచ్ఎస్ మొగిలిచర్ల పాఠశాలలో ఎన్.సి.సి విద్యార్థులకు కొత్తగా నియమాకం జరిగింది. పదవ పటాలం కమాండింగ్ ఆఫీసర్ లెఫ్ట్ నెంట్ కల్నల్ రామదురై ఆదేశానుసారం, అవల్దార్ దినకర్,అవల్దార్ విజయ్,చీఫ్ ఆఫీసర్ బి. రవీందర్ ఆధ్వర్యంలో 21 మంది విద్యార్థినీ విద్యార్థులను ఎన్సిసి కార్యక్రమంలో కి నూతనంగా ఎన్నుకోన్నారు.ఈ సందర్భంగా జెడ్పియెచ్ఎస్ మొగిలిచర్ల ప్రధాన ఉపాధ్యాయురాలు పి.అనిత మాట్లాడుతూ ఎన్.సి.సి కార్యక్రమంలో చేరడం వల్ల విద్యార్థులలో ఐకమత్యం,క్రమశిక్షణ,దేశభక్తి,ని ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి, లక్ష్యాన్ని చేరుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## ధర్మారం ఉన్నత పాఠశాలలో ఎన్.సి.సి సెలక్షన్స్




గీసుగొండ మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య) : ధర్మారం జడ్పీ.యెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో ఎన్.సి.సి.10 (టి) సెలక్షన్స్ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయుడైన ఆర్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో ఎన్.సి.సి10(టీ) బెటాలియన్ నుంచి సెలక్షన్ పర్యవేక్షకులైన హవల్దారైనా నికేష్ కొటేలే,దినకర్ మెండే లతోపాటు పాఠశాల ఎన్.సి.సి ఉపాధ్యాయుడు గుమ్మడి రాజు కె.కుమారస్వామి, నసీరుద్దీన్ పర్యవేక్షణలో మొదటి సంవత్సరానికి గాను 60 మంది విద్యార్థులను ఫిజికల్ టెస్ట్,వ్రాత పరీక్ష నిర్వహించగా 41 మంది విద్యార్థులు సెలక్ట్ అయ్యారని తెలిపారు.ఈ సందర్భంగా ధర్మారం ఉన్నత పాఠశాలలో సెలెక్ట్ అయిన విద్యార్థులదరినీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ రాధిక అభినందించారు.

# దాడువాయి చార్జీలు మార్కెట్ కమిటీ చెల్లించాలి

**చార్జీల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్**

**రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి రైతు సంఘం వినతి**




గీసుగొండ మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు కష్టపడి పంట పండించి పంటను అమ్ముకోవడానికి మార్కెట్ కు తీసుకొస్తే అనేక రకాలుగా చార్జీలు వసూలు చేస్తున్నారని,రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలంటే బస్తాలు తూకం వేసే దడువాయి చార్జీలను మార్కెట్ కమిటీలు చెల్లించి రైతులపై భారం తగ్గించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ పేర్కొన్నారు.గురువారం సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ ఛైర్మెన్ కోదండ రెడ్డి కి మెమోరాండం అందచేశారు.అనంతరం సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు కష్టపడి పంట పండించి మార్కెట్ కు తీసుకొస్తే అనేక రకాలుగా రైతుల పంటలపై చార్జీలు వేస్తున్నారని,తూకం ఒక రైతుకే అవసరం కాదని,పంటను కొనుగోలు చేసే వారికి కూడా అవసరమేనని,కేవలం రైతునుండే చార్జీలు వసూలు చేయడం సరైందికాదన్నారు.రైతులపై భారం తగ్గించాలంటే పంటను కొనుగోలు చేసేవారు చార్జీలో సగం రూపాయలను మార్కెట్ అధికారులు ఇప్పించాలని, లేదంటే మార్కెట్ కమిటీలే దాడువాయిలకు చార్జీలను చెల్లించాలని డిమాండ్ చేశారు.మార్కెట్ కు రైతులు అమ్మిన పంటపై సంవత్సరానికి కోట్ల రూపాయలలో ఆదాయం వస్తుందని,ఇంత పెద్ద మొత్తంలో మార్కెట్లకు ఆదాయం వచ్చిన రైతుల అమ్మిన పంటపై దాడువాయులకు రైతుల వద్ద నుండి మినహాయించి,రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంను కోరారు.ఎలాంటి అదనపు చార్జీలు లేకుండా రైతుల పంటను మార్కెట్లో అమ్ముకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని,ఇట్టి సమస్యను గుర్తించి మార్కెట్లను కాపాడాలని ఆయన కోరారు.

# హోలీ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**రామప్ప చెరువు సందర్శన నిలిపివేత**

**వెంకటాపూర్ ఎస్ ఐ జక్కుల సతీష్**



వెంకటాపూర్(రామప్ప) మార్చి13 మేజర్ న్యూస్ సూర్య: హోలీ వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని వెంకటాపూర్ ఎస్. ఐ జక్కుల సతీష్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం మండలంలోని పాలంపేట గ్రామ శివారులో గల రామప్ప చెరువు పరిసరాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్. ఐ జక్కుల సతీష్ మాట్లాడారు.హోళి పండుగను పురస్కరించుకొని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించటం నేరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని, ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.ప్రమాదాల నివారణ లో భాగంగా రామప్ప చెరువు సందర్శన రెండు రోజులపాటు నిలిపివేస్తునట్టు తెలిపారు.గ్రామాల్లోని ప్రజలు ఎలాంటి అల్లర్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని సూచించారు. వేడుకలను పురస్కరించుకొని మండలం లో గట్టి బందోబస్త్ చర్యలు ఏర్పాటు చేయనునట్టు ఎస్. ఐ పేర్కొన్నారు. అతివేగం గా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని అన్నారు. అదేవిదంగా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో ఈతలు కొట్టెందుకు ప్రజలు వెళ్లోద్దని సూచించారు. ముఖ్యంగా మండలం లో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా నడుచుకోవాలని కోరారు.

# గణపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా హోలీ వేడుకలు



గణపురం రూరల్ మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమార స్వామి గౌడ్ ఆధ్వర్యంలో సాంప్రదాయ రంగులతో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం చిన్నారులతో కలిసి హోలి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి గౌడ్ హోలీ విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. నేడు శుక్రవారం జరిగే హోలీ వేడుకల్లో సాంప్రదాయ రంగులను మాత్రమే వాడాలని విషపూరితమైన కెమికల్స్ వాడడం వల్ల నష్టం జరుగుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కే.కుమారస్వామి ,జిదేవేంద్ర, కే.జలెందర్,ఎం.శ్రీధర్,డి చంద్రమౌళి,జి స్వర్ణలత,జి.అనుష విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకపోతే

# కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం




### నాల్గవ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

### ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ

టేకుమట్ల మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య: ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎం ఆర్ పి ఎస్ , ఏం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాల్గవ రోజుకు చేరాయని, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ చందర్ మాదిగ సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎస్సీ మాదిగ మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ తప్పనిసరి అని నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట మారుస్తున్నారని, ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అమలు అయ్యేంతవరకు అనేక ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని, జనాభా ప్రాతిపదికన ఎస్సీ మాదిగ, మాదిగ ఉప కులాలకు 11 శాతం రిజర్వేషన్ వర్తించే విధంగా శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని, లేనిపక్షంలో ఎస్సీ మాదిగ మాదిగ ఉప కులాల, విద్యార్థి,మహిళా విభాగాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింప చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎబిసిడి వర్గీకరణకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సానుకూలంగా వ్యవహరించినట్లయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్, బేడ బుడగ జంగం మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, ఎం ఎస్ ఎఫ్ మండల ఉపాధ్యక్షులు మచ్చ పైడి మాదిగ, మండల నాయకులు మచ్చ పైడి మాదిగ , గంధం రాజశేఖర్, బోయిని బన్నీ, మాట్ల రవి, కనుమరుగుల కొమురయ్య, ఇల్లందుల మూగయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కలిసి పోరాడాలి

### జిల్లా ఎస్పీ శబరిష్ కలిసిన ఐ హెచ్ ఆర్ సి నేతలు

ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 13 (మేజర్ న్యూస్) : ప్రజా సమస్యలపై కలిసి పోరాడాలని జాతీయ మానవ హక్కుల సంఘం సౌత్ ఇండియా అధ్యక్షులు షేక్ గౌస్ పిలుపునిచ్చారు. నూతనంగా ములుగు జిల్లాలో నియామకమైన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఐహెచ్ఆర్ సి) కమిటీ సభ్యులు ప్రజల సమస్యలపై కలిసి పోరాడాలని సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ అన్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న కమిటీ సభ్యులతో కలిసి గురువారం జిల్లా కేంద్రంలో ఎస్పీ డాక్టర్ శబరిష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ చేపట్టబోయే పనుల వివరాలను ఎస్పీకి తెలియజేశారు. నిబంధనలకు లోబడి ఉండాలని ఎస్పి అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులకు సూచించారు. అనంతరం సౌత్ ఇండియా అధ్యక్షుడు షేక్ గౌస్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు వెంకన్నతో





పాటు కమిటీ సభ్యులకు ఐడి కార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి చిన్న సమస్య వచ్చినా వెంటనే రాష్ట్ర కమిటీకి సౌత్ ఇండియా కమిటీకి తెలియజేయాలని, బాధితుల తరపున సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. న్యాయపరమైన సలహాల కోసం రాష్ట్ర కమిటీలో ఉన్న లీగల్ సర్వీస్ సభ్యులకు జిల్లా కమిటీ లోని న్యాయవాదిని సంప్రదించి అనంతరమే ముందడుగు వేయాలన్నారు. సాధ్యమైనంత వరకు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా బాధిత కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు భూక్య సునీల్, జిల్లా కార్యదర్శులు, కుదురుపాక రాజేష్, బానోతు జవహర్ లాల్, సహాయ కార్యదర్శి, కెత్తే, ఆనంద్ (నందు) జిల్లా ఉపాధ్యక్షులు, కంచర్ల రాజు, జానుపట్ల జయరాజ్, కో కన్వీనర్, రుద్రబోయిన మల్లేష్ గౌడ్, ఆర్గనైజర్ సెక్రెటరీ, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## రంగుల హోలీ కారాదు ప్రమాదాల కేళి

### ప్రశాంత వాతావరణంలో హోలీ సంబరాలు జరుపుకోవాలి

### మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్



టేకుమట్ల మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య : సాంప్రదాయ అబద్ధమైన, సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ గురువారం అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని సహజ సిద్ధమైన రంగులను వాడాలని, విషపూరితమైన కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని, రంగుల హోలీని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదని, హోలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని, హోలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువులలో, కుంటలలో స్నానాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరగవచ్చని ఎస్ఐ దాసరి సుధాకర్ హెచ్చరించారు. హోలీ పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా పోలీసు బందోబస్తు ఉంటుందని, నిబంధనలు అతిక్రమించి ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని, మద్యం సేవించి వాహనం నడిపే వారు దొరికితే జైలుకు పంపడం, చట్టం పరిధిలో జరిమానా విధించడం జరుగుతుందని ఎస్ ఐ దాసరి సుధాకర్ హెచ్చరించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు



టేకుమట్ల మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవ రెడ్డి పేట గ్రామానికి చెందిన రాయబారపు సదానందం సరోజ దంపతుల కనిష్ట పుత్రుడు లక్ష్మణ్ వెడ్స్ లహరి వివాహ మహోత్సవ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎడ్ల రాజు, భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుడు గీద సుమన్ రెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులకు వివాహ మహోత్సవ జ్ఞాపికను అందజేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచాలి

**అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**సకాలంలో పనులు పూర్తి కావాలి**

**ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**అధికారులతో సమీక్ష పనుల**

**పురోగతి ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**




కాళేశ్వరం మార్చి 13 (మేజర్ న్యూస్ సూర్య): సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టే పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. కాళేశ్వరంలో గురువారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఈఓకార్యాలయంలో ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పుష్కరాల సందర్భంగా చేపడుతున్న పనులపై పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, వైద్య, దేవస్థానం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 25 వరకు పుష్కరాలకు సంబంధించినఅన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం చేయొద్దని ముఖ్యంగా ఘాట్లు, రోడ్లు, శానిటేషన్, తాగునీటి సదుపాయాల పనులను గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పనుల పురోగతిపై ప్రతి వారం సమీక్షించి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల నిర్వహణలో సంబంధిత శాఖల సమన్వయం ఎంతో ముఖ్యమని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం విఐపీ ఘాటును సందర్శించి వివిఐపీ ఘాట్ నుంచి స్నాన ఘట్టాల వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం, సరస్వతి తల్లి విగ్రహ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం గోదావరిలో నీటి నిల్వలు పరిశీలించారు. మే మాసం వరకు ఎంత నీటి నిలువలు ఉంటాయో ఇప్పటి నుండే పర్యవేక్షణ చేయాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. త్రివేణి సంగమం వరకు భక్తులు వెళ్లడానికి అనువుగా మట్టిరోడు నిర్మాణం చేయాలని అలాగే చలువ పందిళ్ళను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ వాచ్ టవర్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలు గుర్తించి నివేదిక అందజేయాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, విద్యుత్ శాఖ డీఈ రామిరెడ్డి, దేవస్థానం ఈవో మహేష్, ఆర్కి టెక్చర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# ఈ నెల 15 నుంచి ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన



**విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా**


**3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు**

**కనీస అభ్యాస సామర్థ్యాల పెంపు లక్ష్యం**

**ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విద్యా బోధన పై వీడియో**

**కాన్ఫరెన్స్ నిర్వహించిన విద్యాశాఖ కార్యదర్శి**

**హాజరైన కలెక్టర్ పి ప్రావిణ్య**



హనుమకొండ ,మార్చి 13 ,మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 15 వ తేదీ నుంచి జిల్లాలలో ఎంపిక చేసిన ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) ఏ.ఐ ను వినియోగిస్తూ సులభతరంగా విద్యాబోధన చేసేందుకు చర్యలు చేపట్టాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు.గురువారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కార్యదర్శి యో గితా రాణా , విద్యాశాఖ సంచాలకుల నరసింహారెడ్డి తో కలిసి ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విద్యా బోధన పై జిల్లా కలెక్టర్లు విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్యః ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో సర్కార్ బడిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద 6 జిల్లాలో ప్రారంభించామని తెలిపారు. అది మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని మార్చి 15 నుంచి ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే 3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు, అభ్యాస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి జిల్లాలో కొన్ని ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ముందస్తుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ఏ.ఐ వినియోగిస్తూ సులభతరంగా విద్యా బోధన చేయాలని తెలిపారు. ఏ.ఐ. కోర్సు ద్వారా విద్యార్థులకు బోధన చేసేందుకు వీలుగా ప్రతి పాఠశాలలో ఐదు కంప్యూటర్లు, అవసరమైన ఇంటర్నెట్ కనెక్షన్, హెడ్ ఫోన్స్ ఇతర సామాగ్రి అందుబాటులో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. జిల్లాలో ముందుగా ఎంపిక చేసిన పాఠశాలలో ఏ ఏ కోర్సు ద్వారా విద్య బోధన జరుగుతుందని, ఇక్కడ వచ్చే ఫలితాలను అంచన వేస్తూ భవిష్యత్తులో దీన్ని మరింత విస్తరించి చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ లను ఉపయోగించి విద్యార్థులకు శిక్షణ ఇప్పించాలని పేర్కొన్నారు. ముందుగా విద్యార్థులు తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి వారితో వారికి ఎఫ్ఎల్ఎం తో వచ్చే ఫలితాలను వివరించాలని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేసి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చదవడం రాయడం లో ఏలాంటి ఇబ్బంది పడకుండా చూడాలని అన్నారు కంప్యూటర్లు ఇతర సామాగ్రి కోసం స్వచ్ఛంద సంస్థలను ఇతర సంస్థలను నుంచి సహాయం తీసుకోవచ్చు అని పేర్కొన్నారు. అలాగే ఆయా జిల్లాల్లో అవసరమైన సామాగ్రి ఇతర పరికరాలు వివరాలను తమకు పంపించాలని సెక్రెటరీ విద్యాశాఖ సెక్రటరీ సూచించారు. కాన్ఫరెన్సో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి పాల్గొన్నారు.

# తాగునీరు సాగునీరు నర్సరీ లపైన సమీక్ష

పర్వతగిరి (మార్చి 13) సూర్యా న్యూస్: పర్వతగిరి మండల ప్రత్యేకాధికారి నీరజ మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండ లంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు ఫీల్ అసిస్టెంట్ లతో తాగునీరు, సాగునీరు, నర్సరీ లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి శ్రీమతి నీరజ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బోర్లు అన్ని రిపేర్లు చేయించి ఉంచాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా తాగునీరు, సాగునీరు సమస్యలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని





మిషన్ భగీరథ ఏ ఈ మరియు ఇరిగేషన్ ఏ ఈ లను ఆదేశించారు. అలాగే అన్ని గ్రామాల్లోని నర్సరీ లలో జూన్ వరకు మొక్కలు అందుబాటులో ఉండాలని, ఖాళీ బాగ్స్ ల్లో నారు లేదా విత్తనాలు వేయాలని, అన్ని నర్సరీ లలో మునగ, కరివేపాకు మొక్కలు పెంచాలని ఆదేశించారు. ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో టార్గెట్ ప్రకారం కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు (నీడ, తాగునీరు, మెడికల్ కిట్) ఉండాలని సూచించారు. ఆ తదుపరి ఎంపిఓ పాక శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల్లో 100 శాతం టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని, ఎస్ బి ఎం పెండింగ్ ఉన్న మరుగుదొడ్లను ఈ నెలాఖరులోగా కట్టించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నీరజ , మాలోత్ శంకర్ నాయక్ గారు , ఎంపీ ఓ పాక శ్రీనివాస్ గారు ,మిషన్ భగీరథ ఈ మరియు ఇరిగేషన్ ఏ ఈ, గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలి

### గణపురం ఎస్ఐ రేఖ అశోక్



గణపురం రూరల్ మార్చి13 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలందరూ ఆనందో త్స వాల మధ్య ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకో వాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ విజ్ఞప్తి చేశారు .గురు వారం ఆయన మాట్లాడు తూ సాంప్రదాయ అబద్ధమై న, సహజ సిద్ధమైన రంగు లతో హోలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విషపూరిత కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని, రంగుల హోలీని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదని, హోలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని, హోలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువులలో, కుంటలలో స్నానాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరగవచ్చని ఈ సందర్భం గా ఎస్ఐ హెచ్చరించారు. ప్రజలందరూ హోలీ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## మైలారం పాఠశాల సమీపంలో రోడ్డు ప్రమాదం

### ఎదురెదురుగా ఢీకొన్న రెండు కార్లు...తప్పిన ప్రమాదం



గణపురం రూరల్ మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మైలారం పాఠశాల సమీపంలో గు రువారం ఎదురుగా రెం డు కార్లు ఢీకొన్నాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం పరకాల వైపు నుండి భూపాలపల్లికి వస్తున్న కారును ,భూపాలపల్లి నుండి పరకాల వెళ్తున్న కారు ఢీకొనడంతో రెండు కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జాతరలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



### జిల్లా సహాయ కమీషనర్ సునీత

గీసుగొండ మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం జాతర ఏర్పాట్లను వరంగల్ జిల్లా సహాయ కమీషనర్ సునీత,పరిశీలకులు అనిల్ జాతర పరిసరాలను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించేవిధంగా చూడాలని ఆలయ నిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు కు సూచించారు.కార్యక్రమంలో అర్చకులు రామాచార్యులు, చక్రవర్తుల శ్రీనివాసచార్యులు,విష్ణు ఆచార్యులు ఉన్నారు.

## రెండో రోజు కు చేరిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రిలే దీక్షలు

రాయపర్తి, మార్చి 13(మేజర్ న్యూస్ సూర్య): ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు చేపట్టిన రిలే దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి.గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల అధ్యక్షులు వశపాక కుమార్ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చినటువంటి హామిలను నిలబెటుకోవాలని ఎస్సీ వర్గీకరణ అఋఖ్య లుగా వర్గీకరణ చెసిన తర్వాత నే ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కార్యదర్శి ఐత రాజు మాదిగ,కందికట్ల శ్రీనివాస్ మాదిగ, ఐత బాబు మాదిగ,వశపాక విక్రమ్ చందు మాదిగ, వశపాక జెస్విత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపట్టాలి




**అసెంబ్లీలో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తక్షణమే తీసుకు రావాలి**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ**

స్టేషన్ ఘనపూర్, మార్చి13,మేజర్ న్యూస్(సూర్య):ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ డిమాండ్ చేశారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోఎస్సీ వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గుర్రం నవీన్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎమ్మెఎస్పీ ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక నిరసన నిరాహార దీక్షలు గురువారానికి ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ పాల్గొని దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ.. ఒకవైపు ఎస్సి వర్గీకరణపై చట్టం చేస్తామని చెప్తూ ఆగమేఘాల మీద గ్రూప్ 1 గ్రూప్ 2, గ్రూప్ 3 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల ఉద్యోగ పరీక్షా ఫలితాలను విడుదల చేస్తూ మాదిగలే కాకుండా మెజార్టీ ఎస్సి కులాలకు ఉద్యోగాలు దక్కనీయకుండా ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. తాము ఇప్పటికే టీచర్ల నియామక ప్రక్రియతో నష్టపోయామనిమళ్ళీ నేడు వర్గీకరణ లేకుండానే వివిధ ఉద్యోగ నియామకాలు చేపడుతూ అన్యాయం చేయడం సరికాదన్నారు. మాలల ఒత్తిడికి తలొగ్గి నమ్మిన జాతిని నమ్మించి మోసం చేయడం నయవంచనే అని విమర్శించారు.ఎస్సి వర్గీకరణ చేయడం సీఎం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని, మాదిగల వల్ల సీఎం రాజకీయంగా లాభపడ్డాడనిసీఎం వలన మాదిగలకు ఒరిగింది ఏమి లేదని అన్నారు.సీఎం కు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన మాటకు కట్టుబడి విడుదల చేస్తున్న వివిధ ఉద్యోగ పరీక్షా ఫలితాలకు కూడ వర్గీకరణ వర్తించేలా ఆర్డినెన్స్ తీసుకొచ్చైనా ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీలో సంపూర్ణమైన వర్గీకరణ చట్టాన్ని తీసుకు రావాలి, దానిని తక్షణమే అమల్లోకి తెచ్చి వచ్చే ప్రతి నోటిఫికేషన్ కు వర్గీకరణ చట్టాన్ని వర్తింపజేయాలని కోరారు.సీఎం తన వైఖరిని మార్చుకోకపోతే తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు. ఈదీక్షలోఎంఎస్ వి జిల్లా సీనియర్ నాయకులు నలిమెల నాగరాజు, ఎంఎస్పి జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాస్, ఎం ఎస్పి జిల్లా నాయకులు చాడ ఏలియా, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం అశోక్ ,ఎంఎస్పి మండల అధ్యక్షుడు గాదె శ్రీధర్ ,ఎంఎస్పి మండల నాయకులు మేడ స్వామి, కాంగ్రెస్ మండల నాయకులు గుర్రం వెంకటేష్, గుర్రం శ్రీను, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందికి ఘనంగా సన్మానం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్**



తాడ్వాయి మార్చి13 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కొండపర్తి గ్రామాన్ని ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిష్ను దేవ్ వర్మ దత్తత తీసుకున్న క్రమంలో పరిశుభ్రంగా విధులు నిర్వర్తించిన మండల పంచాయతీ అధికారి శ్రీధర్, పంచాయితీ సెక్రటరీ రేగ రాజశేఖర్ లను సిబ్బంది ప్రధాన పాత్ర పోషించినందునకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. పంచాయతీ సిబ్బంది మహిళలకు సన్మానంతో పాటు వారికి చీరలను బహుమతిగా అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ జష్ణు దేవ్ వర్మ రాష్ట్ర మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెమ్ లచ్చుపటేల్,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్,కల్తీ రమేష్ పాల్గొన్నారు.



## పందుల స్వైర విహారపై కార్యదర్శికి వినతి

కాటారం, మార్చి 13, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ పల్లె గ్రామం లో పందుల సైరా విహారం చేస్తుండడం తో దుబ్బ పల్లి గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో పందుల స్వైర విహారం చేయడంతో ఇటీవల కాలంలో అనేక వ్యాధులు ప్రబులుతున్నాయని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. పందుల పెంపకం దారులు సొంత స్థలంలో పెంచాల్సింది పోయి వాటిని యదేచ్చగా గ్రామంలో వదిలేస్తున్నారు. అవి అన్ని గ్రామ వీధుల్లో సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రైతుల సాగు చేసిన పంట పొలాల్లో పగలు రాత్రి సమయాలు జొరబడి పంటలను నాశనం చేసిన సందర్భాలు అనేక ఉన్నాయని తెలిపారు. పందుల సంచారం పై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న దాఖలు లేవని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే వీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి స్వామి యాదవ్, ఇండ్ల సందీప్, అయిత సాయి పాల్గొన్నారు.

## ఇసుక లారీలు సమయపాలన పాటించాలి

**కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు**

**మంతెన చిరంజీవి మాదిగ**



కాటారం, మార్చి 13, మేజర్ సూర్య న్యూస్: మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల నుండి నిత్యం వందల సంఖ్యలో వస్తున్న ఇసుక లారీలు సమయ పాలన పాటించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవా లని కాటారం ఎమ్మార్పీఎస్ మం డల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఓ ప్రకటన ద్వారా కోరారు. ఇసుక లారీలు వెళ్లేటప్పు డు సమయపాలన లేకపోవడంతో లారీల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా వస్తున్నారని తద్వార ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. ముఖ్యంగా ఇసుక లారీల వల్ల పాఠశాలలు, కాలేజీలు ఉద్యోగాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉదయం 7 గంటల ప్రాంతం నుండి 10 గంటల వరకు మరల సాయంత్రం వేళల్లో ఇసుక లారీలు నడవకుండా ఉండేలా ఓ సమయాన్ని కేటాయించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం వితరణ



గణపురం రూరల్ మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మచ్చిక సమ్మక్క కుటుంబానికి మైలారం గ్రామానికి చెందిన బూర శివశంకర్ కుటుంబాలకు గురువారం కాంగ్రెస్ నాయకులు క్వింటాల్ బియ్యం అందజేశారు. అనంతరం వారి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ మాజీ తాజా సర్పంచ్ మాధం మమత – సుధాకర్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పాల శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకులు కప్పల సంతోష్, వెంపటి సురేందర్,యూత్ నాయకులు బొచ్చు ప్రమోద్, మాధం పవన్, గుడ్డేటి సురేష్, ఇంజపెల్లి ప్రవీణ్, వేంపటి కిరణ్, ఇంజపెల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసిన కలెక్టర్

వరంగల్ , మార్చి 13, మేజర్ న్యూస్ సూర్య: పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని తెలిపారు. ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 36,368 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా అందులో 33,516 మందికి కంటి పరీక్షలు 92. 36 నిర్వహించినట్లు తెలిపారు. అందులోనుండి 1024 మంది కంటి దృష్టి లోపాలతో బాధపడుతున్న





విద్యార్థినీ విద్యార్థులను గుర్తించి వారికి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, జనరల్ హాస్పిటల్ నర్సంపేట, రీజినల్ ఐ హాస్పిటల్ వరంగల్ నందు తిరిగి నేత్ర వైద్యులతో పరీక్షలు చేస్తూ ఆన్లైన్ లో స్టేట్ కి పంపించినట్లు తెలిపారు. స్టేట్ నుండి 333 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాలు రాగా నవోదయ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కలెక్టర్ చే పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమము నేటి నుండి జిల్లాలో జిల్లా ఇన్టైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్లు ప్రతాపగిరి ప్రసాద్, రాజేందర్, నవోదయ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ డిఈ రాజుపై చర్యలు తీసుకోవాలి



పర్వతగిరి (మార్చి 13) సూర్యా న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రామ్ చందర్ గ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్ రావు మాట్లాడుతూ పర్వతగిరి కేంద్రానికి చెందిన రిజర్వాయర్ సాగునీరుకు, తాగునీరుకు, ఎంతగానో ఉపయోగపడుతున్న అందులోకి మాత్రం ఎస్సారెస్పీ మీరు రావడం లేదు ఎందుకని డి ఈ రాజు అతను రిజర్వాయర్ లోపల నాటు వేసిన రైతులతో, చేపలు పట్టే వారితో కుమ్మక్కై నీరు రానీయకుండా ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ తుమ్ దగ్గర రాత్రింబగళ్లు ఒక మనిషిని తూము కాడ వుంచి నీరు రాకుండా చేస్తున్నాడు, అలాగే అతను ఏ విధంగా మాట్లాడుతున్నాడు అంటే చెరువులోపల ఎప్పటికీ నీరు ఉండడం వలన ఉప్పునీరు అవుతుందని అందుకే నీరు వదలటం లేదని అంటున్నాడు. చెరువులోకి వచ్చే తూమును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. చేసిన వారిపై ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు. వారు ఎస్సారెస్పీ కాల్వను మట్టిని తరలించకపోతున్న చూసి చూడనట్టు ఉంటున్నారు. కానీ రిజర్వాయర్ లోకి నీరు తీసుకురావడానికి వెళ్లిన రైతులపైనే డి ఈ రాజు కేసులు పెడతానని బెదిరింపులకు గురి చేస్తున్నారు. వాతావరణ శాఖ వచ్చే వర్షాకాలంలో ఎల్ నీ ఓ ప్రభావం వలన మామూలుగా వర్షాలు పడతాయని ఇప్పటినుండే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఎస్ ఆర్ ఎస్ పి ఎస్ సి గారు దీనిలో దృష్టిలో ఉంచుకొని రిజర్వాయర్ లో నీరు నింపవలసిందిగా కోరుతున్నారు.ఒక్క రిజర్వాయర్ నింపడం వలన దానికి వరుసగా గొలుసుకట్టు చెరువులు అన్నీ నిండుకుండలా మారుతాయి దయచేసి ఇప్పటికైనా రిజర్వాయర్ లో నీరు నింపాలని ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణ చందర్, సురేందర్ రావు, అజయ్ రావు, కంటెం సుధాకర్, నరెడ్ల సూరయ్య, జంగ సాంబయ్య, రమేష్, కనకరాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

పర్వతగిరి (మార్చి 13 )సూర్యా న్యూస్: వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు మామిండ్ల చెన్నయ్య యాదవ్ మాట్లాడుతూ మార్చి 15వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు మహనీయుల జయంతి సందర్భంగా ఈ ఈ మాసాన్ని మహనీయుల పవిత్ర మాసంగా చేపట్టి ప్రభుత్వం ప్రజలు వివిధ పార్టీల నాయకులు మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. మార్చి 15వ తేదీన బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యశ్రీ కాన్షిరాం గారి జయంతితో ప్రారంభమై ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతితో ఈ మాసం ముగుస్తుంది కావున మార్చి 15వ తేదీన కాన్షిరామ్ గారి జయంతి ఏప్రిల్ 5వ తేదీన బాపు జగ్జీవన్ రావు జయంతి ఏప్రిల్ 11వ తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించి ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు ఈ కార్యక్రమాలను వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో



ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, భాస్కర్, రాజు ,రమేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ వినియోగదారుల వారోత్సవం పై అవగాహన




తాడ్వాయి మర్చి 13మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ప్రపంచ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా వినియోగదారుల అవగాహన చైతన్య కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ హాజరై మాట్లాడుతు ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ప్రతి ఏటా మార్చి 15 వ తేదీన జరుపుకుంటామని ఈ సంవత్సరం 'స్థిరమైన జీవన శైలికి ఒక సరైన పరివర్తన' అను అంశాన్ని ఎంపిక చేసి అవగాహన చైతన్య కార్యక్రమాలు వారం రోజుల వరకు నిర్వహించడం జరుగుతోందని,ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ, రాబోయే తరాలకు సరైన వాతావరణాన్ని కల్పించడం మన బాధ్యత అని,మనం అవసరం మేరకు మాత్రమే వస్తువులను పరికరాలను, ఆహార పదార్థాలను సరైనవి చూసి కొనుగోలు చేసుకోవాలని,కల్తీలు,నకీల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు,భూపాలపల్లి వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య, మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు,ఉపాధ్యాయులు కె. రేణుక,పి.శంకర్, తాడ్వాయి మండల వినియోగదారుల మండలి అధ్యక్షులు ఠాకూర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ గడ్డ కడియం శ్రీహరి

# రాజకీయ సమాధికి అడ్డా కావాలి

**మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య**

**కెనాల్ ద్వారా రైతులకు నీటిని విడుదల చేయాలి**

**నీటిని విడుదల చేయకుంటే**

**రేవంత్ రెడ్డి పర్యటన అడ్డుకుంటాం**

**రైతులను పట్టించుకోని కడియం**

**కెనాల్ కాల్వ ద్వారా నీటిని విడుదల చేయాలని ధర్నా**



జఫర్ గడ్, మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య: తనకు రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ రైతుల పంటలు ఎండిపోతుంటే కడియం శ్రీహరి తన ప్రచారాలలో మునిగాడని రైతులను నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని కడియం శ్రీహరికి స్టేషన్ ఘనర్ నియోజకవర్గ ప్రజలు రాజకీయ సమాధి కట్టడనికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గురువారం మండలంలోని రఘునాథ పల్లి లో ఎండిపోయిన పంటలను మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పరిశీలించారు. అదేవిధంగా రైతులకు కెనాల్ కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని కోరుతూ రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ పార్టీకి కడియం శ్రీహరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పంట పొలాలకు నీరు విడుదల చేయకుంటే రేవంత్ రెడ్డి పర్యటన అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ని మసిపూసి మారేడు కాయల చూపిస్తున్నారని ఆయన విమర్శించారు.స్టేషన్ ఘనపూర్ లో 7 రిజర్వాయర్ లు ఉన్న పంటలు ఎండిపోవడం అనేది,పాలన చేతకాక పోవడం అనే విషయానికి ప్రణాళిక లేకపోవడం అని అన్నారు. నియోజకవర్గం నాని రిజర్వాయర్లలో నీటిని పక్క నియోజకవర్గాలకు తరలించకపోతే కడియం ఏం చేస్తున్నాడని ఆయన ప్రశ్నించారు రైతుల పరిస్థితిని దగ్గరగా చూసిన ఆయన, ప్రస్తుతం వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయాంలో ఒక్క ఎకరం భూమి కూడా ఎండలేదు. రైతులకు ఉచిత విద్యుత్, పెట్టుబడి సహాయంతో సాగు సాఫీగా సాగింది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. నీటి కొరత, ఎరువుల ధరలు పెరగడం, గిట్టుబాటు ధర లేకపోవడం రైతులను తీవ్రమైన ఆర్థిక సమస్యల్లోకి నెడుతున్నాయి అని అన్నారు. రాబోయే రోజుల్లో కడియం చేతగానితనాన్ని గ్రామ గ్రామాన తీసుకువెళ్లి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామా హెచ్చరించారు. అదేవిధంగా రఘునాథపల్లి గ్రామంలో బిజెపి టీఆర్ఎస్ నుండి పలువురు టిఆర్ఎస్ పార్టీ లో చేరారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి పసునూరి మహేందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి యూత్ అధ్యక్షులు మారతల్లి కరుణాకర్, కృష్ణమూర్తి, ఎడ్ల రాజు, జక్కుల సంపత్, మెరుగు రమేష్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి




**వినియోగదారుల మండలి అధ్యక్షులు**

**ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్**

గణపురం రూరల్ మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య: ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఉమ్మడి వరంగల్ జిల్లావినియోగదారుల మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ అన్నారు. గణపురం మండల కేంద్రంలోని ఫ్రోబెల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో మార్చి 15 ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ప్రపంచ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా వినియోగదారుల అవగాహన చైతన్య కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ పాల్గొన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ప్రతి ఏటా మార్చి 15న జరుపుకుంటామని, ఈ సంవత్సరం 'స్థిరమైన జీవన శైలికి ఒక సరైన పరివర్తన' అనే అంశాన్ని ఎంపిక చేసి అవగాహన చైతన్య కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతోందని,ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ, రాబోయే తరాలకు సరైన వాతావరణాన్ని కల్పించడం మన బాధ్యత అని,మనం అవసరం మేరకు మాత్రమే వస్తువులను ,పరికరాలను,ఆహార పదార్థాలను, విత్తనాలు, ఎరువులు, మందులు, పండ్లు,కూరగాయలు తదితర సరుకులను సరైనవి చూసి కొనుగోలు చేసుకోవాలని, సూచించారు అనారోగ్యాన్ని కలిగించే కల్తీ,నకిలీ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు'.ఈ కార్యక్రమంలో ములుగు,భూపాలపల్లి వినియోగదారుల మండలి అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ల్యాధల్ల కృష్ణ గౌడ్ ఉపాధ్యాయులు ల్యాధల్ల యాదగిరి గౌడ్,రాజు,జగన్ రెడ్డి,రాధిక,కవిత, పావని,సింధూర పాల్గొన్నారు.



**ఆర్‌డిఎఫ్ రోళ్లకల్ పాఠశాలకు పాఠశాల**

**కమిటీ చైర్మన్ ఫ్యాన్ లు బహూకరణ**

పర్వతగిరి (మార్చి 13) సూర్యా న్యూస్ : పర్వతగిరి మండలం రోళ్లకల్ లోని ఆర్ డి ఎఫ్ రోళ్లకల్ పాఠశాల కు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కంద కట్ల ప్రకాష్ గారు నూతనంగా నిర్మించిన డైనింగ్ హల్ లోకి తనవంతు సహాయంగా ఫ్యాన్ లు సమాకుర్చడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రకాష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తను ముందుంటానని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాషబోయిన రాములు మాట్లాడుతూ వేసవి కాలంలో పిల్లలు ఇబ్బంది పడకుండా మీ వంతు సహాయంగా ఫ్యాన్ లు అందించినందుకు పాఠశాల తరుపున ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ హెచ్ఎం ఇ. రమేష్, ఇంచార్జ్ బాలరాజు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మంచిపౌరులుగా సమాజంలో గుర్తింపు రావాలంటే చదువు తప్పనిసరి .డబ్ల్యూ టిఎల్ ఎం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కుమారస్వామి పదవ తరగతి విద్యార్థులకుఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ.....







నెల్లికుదురు మార్చి13 మేజర్ న్యూస్(సూర్య) సమాజంలోమంచి పౌరులుగా గుర్తింపు రావాలంటే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడంచాలా ముఖ్యమనిడబ్ల్యూటిఎల్ ఎం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి కుమారస్వామి అన్నారు.గురువారం మండలంలోని రాజులకొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనిపదవ తరగతి విద్యార్థులకుకేసముద్రంమండల కేంద్రానికి చెందినట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లి కుమారస్వామి ,పిల్లి సరిత పరీక్షా ప్యాడ్లను,పెన్నులు పెన్సిళ్లు ఎలెజర్లు,స్కేల్లు ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూక్రమశిక్షణతో విద్యను అభ్యసించి గురువులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలనిఅన్నారు.విద్యార్థులు మనోధైర్యంతో పరీక్షలురాసిఅత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు ప్రోత్సాహం అందించినందుకుప్రస్తుత వారికిపాఠశాల హెచ్ఎం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి,ట్రస్ట్ సభ్యులు పూసఅంజయ్య,వరిపెల్లి దయాకర్,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు ముఖ్యమంత్రి మాట నిల బెట్టుకోండి ఎమ్మార్పీఎస్ నేత శ్రీనివాస్



ధర్మసాగర్ మార్చు 13 (మేజర్ న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మెస్ పి నాయకులు గంగారపు శ్రీనివాస్ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు నేటికీ ఐదవ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనడం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడాన్ని వ్యతిరేకిస్తూ రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. నాయకులంతా ఐకమత్యంతో ఉండి భవిష్యత్తులో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని అడ్డుకుంటామని వారు దశాబ్దాల కాలంగా ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ కోసమే కృషిచేసి చివరకు దేశ అత్యున్నత న్యాయస్థానం చేత వర్గీకరణ సాధ్యమే అని చెప్పి న సమయంలో ముఖ్యమంత్రి వర్గీకరణ కట్టుబడిన ఉన్నాను అని చెబుతూ నీడు మాట మార్చారని వారు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల పక్షపాతిగా ఉండే మాదిగలకు అన్యాయం చేయాలని చూస్తే భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు మరింతగా ముందుకు కొనసాగిస్తామనివారు తెలిపారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతి సాగర్, చిలక రాజు, రమేష్ ప్రణయ్ ,విజయ, ప్రశాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు







శాయంపేట, మార్చి 13, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసారు.అనంతరం జాగృతి నాయకులు పరకాల ప్రభుత్వ హాస్పిటల్లో 20 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత నిత్యం పేద ప్రజలకు సేవ చేస్తూ ప్రజాక్షేత్రంలో అత్యున్నతమైన పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి శాయంపేట మండల అధ్యక్షులు మహమ్మద్ పాషా, యూత్ మండల అధ్యక్షులు మారంపల్లి మోహన్, టిఆర్ఎస్వి నాయకులు కొమ్ముల శివ,మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్,మాజీ ఎంపీటీసీ గడప విజయ్, అబ్బు తిరుపతిరెడ్డి, చంద విజేందర్,కోయిల సుమన్, గోపి,తదితరులు పాల్గొన్నారు

# హసన్పర్తి సుజాత విద్యా నికేతన్ హై స్కూల్లో కాలుష్య రహిత హోలీ సంబరాలు.






హసన్పర్తి, మార్చి 13, మేజర్ న్యూస్ (సూర్య). 66వ డివిజన్ హసన్పర్తి కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత హోలీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ గారు మాట్లాడుతూ.. సప్తవరణాల శోభితమైన వసంతోత్సవ కేలి ఈ హోలీ పండుగ ఆనందాన్ని ఉత్సాహాన్ని రేకెత్తిస్తుందని ప్రకృతి రంగులలో మిళితమైన వసంత రుతువును ఆహ్వానిస్తూ మనస్సు నిండుగా కనుల పండుగగా ఆనందోత్సాహాలతో జరుపుకునే కనుల విందైన పండుగ హోలీ వయసుతో నిమిత్తం లేకుండా అందరూ రంగులు పూలుముకుంటూ కేరింతలతో ఆనందాలతో ఉత్సాహంగా జరుపుకుంటారు. కానీ నేడు ఇటువంటి సప్తవర్ణ శోభితమైన వసంతోత్సవ కేలిని అత్యంత విషపూరితమైన రసాయనాలతో కూడిన రంగులు వాడుతూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నాం రసాయనాలతో కూడిన రంగులు పులుముకోవడం వలన చర్మవ్యాధులు అలర్జీ, ఆస్తమా, కంటిచూపు కోల్పోవడం వెంట్రుకల రంగు మారిపోవడం వంటివి జరుగుతున్నాయి. కనుక సహజంగా లభించే పసుపు, కుంకుమ, బుక్క గులాలు, చెట్ల పూలతో తయారుచేసిన రంగులను వాడాలన్నారు. వీటి ద్వారా ఎటువంటి హాని లేకపోగా శరీరానికి మరింత కాంతి సౌందర్యం లభిస్తాయని విద్యార్థిని విద్యార్థులందరూ ఈ హోలీ పండుగను విషపూరితపు చేయకుండా కాలుష్య రహిత హోలీని జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులను ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని రంగుల రంగుల పండుగను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ.వెంకట్, ఈ.ప్రవీణ్, పి.వెంకటేశ్వర్లు వై.అరుణ, జి.సంధ్య, సిహెచ్. సంధ్య, సిహెచ్. సుచిత్ర, ఎల్.సరిత, పి.మౌనిక జి.దేవిక, సబిహా బేగం, ప్రవళిక, దేవిక, భవాని, సుధారాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి

### బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



హసన్పర్తి, మార్చి 13, మేజర్ న్యూస్ (సూర్య). రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో బీసీలకు అన్యాయం చేస్తే సహించేది లేదని, కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండవసారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెడుతుందని, మొదటి బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి రెండు లక్షల 91 వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ఉంటే అందులో కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించి అందులోనూ రెండు శాతం నిధులు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. గత బడ్జెట్ మీటింగ్ సమయంలో బీసీ గణంకాలు అందుబాటులో లేనందున తక్కువ నిధులు కేటాయించారని, బీసీల జనాభా 56 శాతం ఉన్నారని ప్రభుత్వం అధికారికంగా తేల్చిన నేపథ్యంలో జనాభా ప్రకారం బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. అలాగే బీసీ సబ్ ప్లాన్ కు 50 వేల కోట్లు కేటాయించాలని, బీసీ, ఎంబీసీ, సంచార జాతుల కార్పొరేషన్లకు 5000 కోట్లు కేటాయించాలని, 24 బీసీ కులాల ఫెడరేషన్లు కొనసాగుతున్నందున ప్రతి ఫెడరేషన్ కు 100 కోట్లు కేటాయించాలన్నారు. అలాగే బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 7000 కోట్లు, సంక్షేమ కాలేజీ హాస్టళ్లకు, బీసీ గురుకులాలకు సొంత భవనాలు కట్టించాలన్నారు. పూలే ఓవర్సీస్ విదేశీ విద్య నిధులను ఇప్పటివరకు విడుదల చేయలేదని, తక్షణమే పూలే విద్యా నిధికి ప్రతి సంవత్సరం 100 కోట్లు కేటాయించాలన్నారు. అలాగే బీసీ కులాల్లోని 80 కులాలకు ఆత్మగౌరవ భవనాలు ఆదిలోనే నిలిచిపోయాయని, వాటి నిర్మాణానికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో బీసీల వాటా పై ఈనెల 16న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ మేధావులు, బీసీ సంఘాలు, కుల సంఘాలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి నిధులపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలకు నివేదికిస్తామన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన తొలి ఉప ముఖ్యమంత్రి రాజయ్య





ధర్మసాగర్ మార్చి 13 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండలం కరుణాపూర్ మాజీ సర్పంచ్ కలకోటి అనిల్ కుమార్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య గురువారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యుల లచ్చవ్వ మరణించగా ఆమె పార్థివదేహానికి మాజీ పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాజయ్య వెంట పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన ప్రారంభం







### -రాష్ట్ర విద్యా శాఖ సెక్రటరీ యోగితారాణా, కమిషనర్ ఈవి నర్సింహారెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 13,మేజర్ న్యూస్ (సూర్య ):విద్యాశాఖ బలోపేతం, నూతన విద్యా విధానం, తదితర అంశాలపై రాష్ట్ర విద్యా శాఖ సెక్రటరీ యోగితారాణా, కమిషనర్ ఈవి నర్సింహారెడ్డి లు హైద్రాబాద్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రోగ్రాం, క్వాలిటీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ స్టీర్డ్ తెలంగాణ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష తెలంగాణ విద్యాశాఖ మౌలిక భాషాగణిత సామర్థ్యాల సాధన కార్యక్రమంలో లో కృత్రిమ మేధను ఉపయోగించి బోధన ను మెరుగుపరచడానికి ఎక్సల్ , ఎకస్టెప్ ఫౌండేషన్ సహకారంతో మొదటి దశలో పైలెట్ ప్రాజెక్టు గా 6 జిల్లాల్లో ప్రారంభించిందనిఆయా జిల్లాలలో మెరుగైన ఫలితాలు ఉన్నందున రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాలలో కూడా ఈనెల 15 వ తారీకున ప్రారంభించాలని, సంకల్పించమని,ప్రతి జిల్లా నుండి ఒక క్వాలిటీ కంట్రోలర్, ఒక మండల విద్యాశాఖాధికారి ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మరియు ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఇలా ప్రతి జిల్లా నుండి నలుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ , జిల్లాలోని సెలెక్ట్ కాబడిన 7 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు , ఉపాధ్యాయులకు ,ఆయా పాఠశాలలు ఉన్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, ఆయా మండలాల విద్యాశాఖాధికారులకు జిల్లా కేంద్రంలో జి హెచ్ ఎస్ మహబూబాబాద్ పాఠశాలలో ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.
అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ
ఈ కార్యక్రమం3, 4, 5 తరగతుల్లో అమలు కు ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలుచే స్తున్నా ప్రాథమిక స్థాయిలో భాషలో అభ్యసనా సామర్థ్యాలు, అలాగే గణితంలో చతుర్విధ ప్రక్రి యల్లో వెనకబాటులోనే ఉంటున్నారు.ఈ విష యాన్ని వివిధ విద్యా పరిశోధన, సర్వే సంస్థలు కూడా వెల్లడి చేస్తున్నాయి.ఈ క్రమంలో కృత్రిమ మేధ సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం కోసం కృషి జరుగుతుందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్. ఎ.రవిందర్ రెడ్డి, ప్రారంభించారు.ఐ కృత్రిమ మేథ ను విద్యారంగంలో ఉపయోగించడం చాలా ఉపయోగకరమైన ఆలోచన అని ,ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ ఐ బోధన తక్కువ అభ్యసన స్థాయిలు కలిగిన విద్యార్థులకు వారివారి స్థాయిలకు అనుగుణంగా ప్రశ్నలను రూపొందించి, వారిలో అభ్యసన సామర్థ్యాలు పెరిగేలా దోహదపడు తుందన్నారు.

**జిల్లాలో ఎంపికైన ప్రాథమిక పాఠశాలలు:**

**సీరోలు మండలంలోని చింతపల్లి, కొత్తూరు,సీరోలు**

కేసముద్రం మండలం ఇంటికన్నె,గూడూరు మండలం మచ్చర్ల,తొర్రూరు మండలం అమ్మాపురం,పెద్దవంగర మండలం లోని పెద్దవంగరఈకార్యక్రమంలో ఆర్ పి లుగా ఆజాద్ చంద్రశేఖర్ (క్యూ సి ), రవికుమార్ (ఎం ఈ ఓ ),విజయ్ కుమార్ (ఎస్ సి హెచ్ ఎం),యాదగిరి (ఎస్ జి టీ ) వ్యవహరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఎన్ఐసి హాల్ నుండి, విద్యాశాఖ అధికారి ఏ.రవిందర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు చిత్రపటానికి నివాళులు





### బీఆర్ఎస్ దేవరుప్పుల మండల నాయకులు

దేవరుప్పుల మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య):మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ సుధాకర్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి సేవలను కొనియాడిన బీఆర్ఎస్ మండల నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి కోడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆనంతోజు క్రిష్ణమూర్తి మాజీ డైరెక్టర్ కూతాటి నర్సింహులు మాజీ ఎంపీటీసి లావుడ్య ఉపేందర్ సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు బిళ్ల యాదవరెడ్డి జాటోత్ అమర్ సింగ్ బిచ్చు సుందర్ దౌపాటి మల్లయ్య చింత శ్రీను యాదగిరి గ్రామపార్టీ అధ్యక్ష కార్యదర్శులు తాటిపెల్లి మహేష్ మేకపోతుల నర్సింహులు లకావత్ లాలు నాయక్ తాళ్ళపెల్లి మహేష్ మండల యువజన నాయకులు గుండె రమేష్ గాదరి శ్రీకాంత్ ఆనంద్ జోగు కిరణ్ ఉప్పుల సామ్రాట్ చింత ప్రవీణ్ భూక్యా రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి భవన నిర్మాణ కార్మికుడి పార్థివదేహానికి నివాళులు భవన నిర్మాణ కార్మిక సంఘం దేవరుప్పుల గ్రామ కమిటీ సభ్యులు

దేవరుప్పుల మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం దేవరుప్పుల గ్రామ ఉపాధ్యక్షుడు బాకి ఉప్పలయ్య బుధవారం మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంచితనం కలివిడి ఆప్యాయత నీవు మాతో గడిపిన క్షణాలు మరువలేనిది మిత్రమా నీవు మా మధ్య లేవని నిజం నమ్మలేనిది నేస్తమా నీవు ఏ లోకాన ఉన్న మా హృదయంలో చిరకాలం నిలిచి ఉంటావు మీ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భవన నిర్మాణ కార్మిక సంఘం దేవరుప్పుల గ్రామ అధ్యక్షుడు చింత యాకయ్య ప్రధాన కార్యదర్శి ఉప్పుల ఉప్పులయ్య సహాయ కార్యదర్శి ఉప్పుల సోమయ్య కోశాధికారి జోగు రామచంద్రు సభ్యులు చుక్క సోమయ్య చింత మైసయ్య ఉప్పుల నరసయ్య ఉప్పుల రాంనర్సయ్య చింత ఇస్తారి చింత నాగేష్ చింత ఐలయ్య ఉప్పుల నరేష్ తదితర తాపీమేస్త్రిలు.

## నూతన సిసి రోడ్డు పనులను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని చంద్రుడు పరిధిలో నూతన సీసీ రోడ్డు పనులను మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకులోత్ కొమ్మలు నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలోగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్. టౌన్ కార్యదర్శి సురా శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల రాములు. మాజీ వార్డు మెంబర్ సుధాకర్.శివరాత్రి శ్రీను. రామచంద్రు. రాచర్ల నాగయ్య. ఎలమందల సమ్మయ్య. ప్రశాంత్ .షాజహాన్.మధుకర్. కాంత చారి. మండల శ్రీనుపాల్గొన్నారు.

# పట్టుదల తో ఏలక్ష్యమైనా సాధించవచ్చు





### -జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
### -గ్రూప్-2 పరీక్షలో 25వ ర్యాంక్ సాధించిన ఎస్.ఐ. శివకిసన్మానం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి13,మేజర్ న్యూస్ (సూర్య ):క్రమశిక్షణ, కఠిన సాధన, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చనిజిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.గ్రూప్-2 పరీక్షలో ప్రతిభ చూపించి 25వ ర్యాంక్ సాధించిన ఎస్.ఐ. శివను జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ, కఠిన సాధన, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని తెలిపారు.మహబూబాబాద్ టౌన్ ఎస్సై శివ తన విధులను నిర్వహిస్తూ చదువుపై ఆసక్తి కనబరచి ఉన్నత ర్యాంక్ సాధించడం ఇతర పోలీస్ అధికారులకు ప్రేరణగా నిలుస్తుందని ఎస్పీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, టౌన్ సీఐ దేవేందర్, ఆర్.ఐలు నాగేశ్వరరావు, అనిల్, పాల్గొన్నారు.

# ఆసుపత్రిలోని రికార్డులను నిర్వహణ సక్రమంగా చేపట్టాలి





### -అధికారి డాక్టర్ మురళీధర్
### -ఆస్పత్రులలో ఆకస్మికంగా తనిఖీ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి13, మేజర్ న్యూస్ (సూర్య ):ఆసుపత్రిలోని రికార్డులను నిర్వహణ సక్రమంగా చేపట్టాలని జిల్లా అధికారి డాక్టర్ మురళీధర్ సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ నేతృత్వం లోమహబూబాబాద్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పట్టణంలోని ఆయుష్ హాస్పిటల్ ను పరిశీలించినప్పుడు ఆసుపత్రిలోని రికార్డులను నిర్వహణ సక్రమముగా చేయాలని రికార్డ్ లను రెండు సంవత్సరాల వరకు భద్రపరచాల్సి ఉంటుందని తెలిపారు. ఆరోగ్య హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ ను పరిశీలించినప్పుడు రికార్డుల నిర్వహణ సరిగా లేనందున షోకాజు నోటీసు జారీ చేస్తున్నట్లు, అనంతరం శారద నర్సింగ్ హెూంను తనిఖీ చేశారు. అంతే కాకుండా ప్రైవేట్ హాస్పిటల్లో నిర్వాహకులు వారు అందించి సేవలకు సంబంధించిన ధరల పట్టికను వాడుక భాషలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ను కూడా ప్రదర్శించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, ఎల్డి కంప్యూటర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పాలకుర్తి మార్చ్ 13 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం ప్రాథమిక పాఠశాల చెన్నూర్ లో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ప్రార్థన సమయం నుండి విద్యార్థులు తరగతి గదులలో తమదైన శైలిలో టీ యల్ యం ను ఉపయోగిస్తూ పాఠాలు చాలా చక్కగా బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా యన్‌రాకేష్, మండల విద్యాశాఖ అధికారిగా యల్. శేఖర్, జిల్లా విద్యాశాఖ అధికారిగా జి. మనస్విని, ఉపాధ్యాయులుగా సూరజ్, సాత్విక, చందు, లోకేష్, వైష్ణవి, తేజస్విని, ప్రణయ్ తేజ్, ప్రణయ్ కుమార్, కార్తీక్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రమేష్ లు హాజరై వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కూడా నిరంతరం నేర్చుకుంటూనే విద్యార్థులకు అర్థవంతంగా బోధిస్తారు. మీరు కూడా ఈరోజు ఉపాధ్యాయుల మాదిరిగా బోధించినందుకు చిన్నారి ఉపాధ్యాయులను మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జె. శ్రీహరి, టీ. హేమలత, ఎండీ. షహీద్ సుల్తానా, ఆర్. మనోహర్ లు పాల్గొన్నారు.

## జనహృదయనేతకు ఘన నివాళి

**నివాళులు అర్పించిన వివిధ పార్టీల నాయకులు,**

**వద్దేకొత్తపల్లిలో "డాక్టర్ సాబ్" ప్రథమ వర్ధంతి వేడుకలు**





పెద్దవంగర, మార్చి 13, (సూర్య న్యూస్)జనహృదయనేత మాజీ ఎమ్మెల్యే దివంగత డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు ప్రథమ వర్ధంతిని అభిమానులు ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని వద్దేకొత్తపల్లి స్వగ్రామంలో వైద్యాధిషుడు, నిరాడంబరుడు మాజీ ఎమ్మెల్యే దివంగత డాక్టర్ ఎన్ సుధాకర్ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి సమాధి వద్ద వివిధ పార్టీల నాయకులు దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని ఘనంగా వినమ్ర నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో ఉన్న పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్, పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య వృత్తిలో ఎంతో పేరు ప్రఖ్యాతలు గావించిన ఒక మంచి మనసున్న మహారాజును కోల్పోవడం దురదృష్టకరమని, ఎల్లప్పుడూ మా అందరి హృదయాలలో "డాక్టర్ సాబ్" గా కొలువై ఉన్నాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, చిట్యాల గ్రామ మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, బిందు శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్ తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, నాయకులు కేశబోయిన కుమారస్వామి, డాక్టర్ సాబ్ కార్యనిర్వాహకుడు పల్లె యాకన్న, బొల్లు ఊషయ్య, మొర్రిగాడుదుల శ్రీనివాస్, ఎర్రగొర్ల రమేష్, దంతాలపల్లి శ్రీనివాస్, కేశబోయిన రామరాజు, దంతాలపల్లి జనార్ధన్, సుభాష్, చట్టు యాకన్న, పాక అనిల్ కుమార్, దండగల ఎల్లయ్య, దూదేకుల సైదులు, పల్లె కొమురమల్లు, పల్లె మల్లేష్, బొల్లు వెంకన్న, సతీష్, కుమార్, శ్రీరామ్ నవీన్, మల్లేష్, శ్రీకాంత్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు "హెూలీ" శుభాకాంక్షలు

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,**

**బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్,**





పెద్దవంగర, మార్చి 13, (సూర్య న్యూస్)పెద్దవంగర మండల ప్రజలకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య లు హెూలీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. కలుషితమైన కలర్ లను వాడి ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని, నాచురల్ కలర్ లను మాత్రమే వాడాలని సూచించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పెద్దవంగర, మార్చి 13, (సూర్య న్యూస్)మండలంలోని పోచారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అనుభూతిని పొందారు. ఎంఈఓగా రక్షిత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా వైష్ణవి, ఉపాధ్యాయులుగా రిషిత, సిరివెన్నెల, మాధురి, మహేష్ లు వ్యవహరించడం జరిగింది. అనంతరం వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేసి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఉపాధ్యాయ వృత్తి యొక్క అనుభవం, అనుభూతిని విద్యార్థులు పొందారని,బాల్య దశ నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత, టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీష్ ఉపాధ్యాయుడు కోట మురళి,





అంగన్వాడి టీచర్ ఝాన్సీ విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

గూడూరు/ మార్చి 13 మేజర్ న్యూస్( సూర్య): ఆదివాసీ మహిళలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ జిల్లా కార్యవర్గ స్టీరింగ్ కమిటీ సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజవత్ బెల్లయ్య నాయక్ అధ్యక్షత వహించారు. కాగా నూతన ఆదివాసి తెలంగాణ జిల్లా వైస్ చైర్ పర్సన్ పద్మ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆదివాసి మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు. మహిళలకు భరోసాను కల్పిస్తూ ఆదివాసి గుడాలలో ఆదివాసి తండాలలో గ్రామంలో ప్రభుత్వ పథకాలు ఉచిత కరెంట్ 200 యూనిట్లు ఆర్టిసి బస్సులో మహిళలకు ఫ్రీగా ప్రయాణం ఇందిరమ్మ ఇల్లు మహిళా నిరుద్యోగులకు 3 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇంకా అనేక పథకాలను మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతుందని చెప్పారు కాగా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల పట్ల ఒక విజన్ కలిగి ఉందని తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్



జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ జిల్లా చైర్మన్ బోడ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



**ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు. లక్ష్మణ్ నాయక్**

**పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ.**

గూడూరు మార్చి 13 మేజర్ న్యూస్( సూర్య):మార్చి 23వ తేదీన జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ....

ఎస్ఎఫ్ఐ నాయకులు అనేక ఉద్యమాల్లో పాల్గొని అక్రమ కేసులను ఎదుర్కొంటున్నారన్నారు గతంలో ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన వారందరూ సమ్మేళనంగా ఏర్పడడం శుభ పరిణామం అని తెలిపారు.

స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ సంఘంలో విద్యార్థుల సమస్యల కోసం గూడూరులో ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్ద ఎత్తున ఉద్యమించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి బానోతు రాజన్ గూడూరు మండల మాజీ కార్యదర్శి మంగ మహేందర్, మండల మాజీ అధ్యక్షులు బట్టు సురేందర్ బోడ వీరన్న, వీరన్న అశోక్ జిల్లా కార్యదర్శి పుట్ట మధు సురేష్ పాల్గొన్నారు

## "హెూలీ" పండగ శుభాకాంక్షలు ఎస్సై క్రాంతి కిరణ్,



పెద్దవంగర, మార్చి 13, (సూర్య న్యూస్)పెద్దవంగర మండల ప్రజలకు ఎస్సై క్రాంతి కిరణ్ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. యువతీ యువకులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హెూలీ పండుగను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సమస్యలు సృష్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

## అన్నిరంగాలలో రాణిస్తున్న మహిళలకు ప్రోత్సాహాన్ని అందివ్వాలి

### పేటాటిఎస్ రాష్ట్ర అధ్యక్షులురాఘవరెడ్డి

### పేటా టి ఎస్ మహిళవ్యాయామ ఉపాధ్యాయులకు ఘనసన్మానం.




నెల్లికుదురు మార్చి13 మేజర్ న్యూస్(సూర్య) సమాజంలో అన్నిరంగాలలోరాణిస్తున్న మహిళలకు మనవంతు ప్రోత్సాహాన్ని అందివ్వాలని పేటాటీఎస్ రాష్ట్ర అధ్యక్షులుబి.రాఘవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోనిఅమూల్య గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్రవ్యాయామ విద్య ఉపాధ్యాయసంఘం ఆధ్వర్యం లోమహబూబాబాద్ జిల్లాసంఘంమహిళావ్యాయామఉపాధ్యాయులను ఘనంగా శాలువాలు కప్పిసత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు రాఘవరెడ్డి,మండల విద్యాశాఖ అధికారి రాందాస్ మాట్లాడుతూమహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్నారని,మహిళాశక్తి గొప్పదనాన్ని కొనియాడారు.మహిళావ్యాయామ ఉపాధ్యాయులువారి సేవలనుఅందిస్తున్నారని అన్నారు.ఎన్నో సంవత్సరాల నుండివ్యాయామ ఉపాధ్యాయుల ఉన్నతీకరణలో ఉన్నత పాఠశాలలోస్కూల్ అసిస్టెంట్ హెూదా దక్కడంలో సంఘం చేసిన కృషినిగుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా డివైస్ ఓ జ్యోతి,ఉమ్మడి జిల్లా పీటాటిఎస్ అధ్యక్షులుప్రవీణ్,హనుమకొండ కార్యదర్శికుమార్,భూపాలపల్లి కార్యదర్శిసురేష్,ఐలయ్య,శంకర్,విజయచంద్ర,జిల్లా కార్యదర్శి బిక్షపతి,ప్రభాకర్,ఇమామ్,మల్లయ్య,వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వేలం ద్వారా రూ.4,91,000 ఆదాయం

పాలకుర్తి మార్చ్ 13 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో 2025-2026 సంవత్సరం కొబ్బరి కాయలు పూజా సామాగ్రి, లడ్డు పులిహెూర, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు బహిరంగ వేలం పాట ద్వారా రూ.4,91,000. దేవాలయానికి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు ప్రకటనలో తెలిపారు. బుధవారం వల్మిడి శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించారు. కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు పాలకుర్తి మండల కేంద్రం చెందిన ముద్రబోయిన సంతోష్ కుమార్ రూ.2 లక్షలు వచ్చు పాట పాడి దక్కించుకోగా, లడ్డు పులిహెూర అమ్ముకునే హక్కు వల్మిడి గ్రామానికి చెందిన తాళ్ల నవీన్. రూ.2,60,000 బహిరంగ వేలం ద్వారా దక్కించుకున్నాడు. కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు కొండూరు గ్రామానికి చెందిన పుల్ల ఎల్ల గౌడ్ రూ 31,000 బహిరంగ వేలం పాట ద్వారా హక్కు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి,పాటదారులు, ఆలయ, సిబ్బంది పాల్గొన్నారు.

# కుల గణన ఆవశ్యకత ఆదివాసీల బాధ్యత సెమినార్ కు ఏఐసీసీ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్



పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చిన ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ

గూడూరు/ మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య):ఈనెల 17 ,18, 19 తేదీల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగే కులగనన ఆవశ్యకత ఆదివాసుల బాధ్యత - వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలు అనే అంశంపై ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో జరుగుతున్న సెమినార్లో ఏఐసిసి తెలంగాణ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్ పాల్గొంటుండగా రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు ఎంపీలు ముఖ్యంగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో శాస్త్రీయంగా కులగనన జరిగిందని దేశవ్యాప్తంగా కులగనున చేయాల్సిన డిమాండ్ పెరిగినందున తెలంగాణ ప్రభుత్వం ఘనతను బలహీనపరచడం కోసం భాజపా వంటి పార్టీలు కుట్ర చేస్తున్నాయని బీసీ సంఘాలు కూడా వాటి ట్రాప్ లో పడిపోతున్నాయని అందువలన కాంగ్రెస్ నాయకులు అప్రమత్తంగా ఉండాలని ఈనెల 17 18 19 తేదీల్లో వికారాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ట్రైబల్ ట్రైనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి మాతృవియోగం

### నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

దేవరుప్పుల మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మాతృమూర్తి కొమ్మూరి సత్యమ్మ అనారోగ్యంతో పరమదించగా గురువారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గురువారం మద్దూర్ మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చేరుకుని వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి సత్యమ్మ మరణం ఎంతో బాధాకరమని వారి కుటుంబానికి స్నేహితులకు భగవంతుడు ఈ విషయాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని కొమ్మూరి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ దేవరుప్పుల



మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# పోచమ్మ మైదన్ లో కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు





### కేక్ కట్ చేసి,అన్నదానం చేసిన వద్దిరాజు అభిమానులు

వరంగల్ ప్రతినిధి మార్చి13 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా పోచమ్మ మైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన,జాగృతి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ కేక్ కట్ చేశారు. వృద్ధులు వికలాంగులు బాటసారులకి,ఆటో డ్రైవర్లకు,మున్సిపల్ వర్కర్ల కు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు రాణి,సందీప్, నాగపూరి రమేష్,బబ్లు,సిరిమల్ల కిరణ్,సామల అజయ్ కుమార్,పసునూటి సుమన్ కుమార్, శ్రీనివాస్, రాజు మాజ్, రబ్బానీ, సుకేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

భీమదేవరపల్లి, మార్చి 13(మేజర్ న్యూస్ సూర్య):అక్రమంగా నిల్వ చేసిన ప్రజా పంపిణీ బియ్యాన్ని ముల్కనూర్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామంలోని గంగిరెద్దుల కాలనీలో అక్రమంగా నిల్వ చేసిన 15 క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, బత్తుల రాజయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు. ప్రజా పంపిణీ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలించిన, నిల్వ చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందులో హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్ రావు, కానిస్టేబుల్ వెంకన్న ఉన్నారు.



# కాంగ్రెస్ నాయకులవి అర్థం లేని ఆరోపణలు

### భూగర్భ జలాలు అడుగంటటానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం కాదా

### పిఎసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి



శాయంపేట, మార్చి 13, మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరామారెడ్డి పై చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని, మండలానికి వెంకటరమణారెడ్డి చేసిన పనులు కాంగ్రెస్ నాయకులకు కనబడడం లేదా అని పిఎసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు రామిశెట్టి లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చలి వాగు ప్రాజెక్టు లో చేపల వ్యాపారం చేసినట్టు కాంగ్రెస్ నాయకుడు నిరూపించాలని సవాల్ విసిరారు. రైతులకు సాగునీరు అందించాలని మంచి ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ధర్నా చేస్తే అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు రైతులను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు వాస్తవాలను అర్థం చేసుకోవాలని లేనిపోని ఆరోపణలు చేసే ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 10.21 లక్షల కోట్ల నిధులు తెచ్చి శంకుస్థాపన చేసిన ఏడు పనులు జరుగుతుంటే అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉండి ధర్నాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ సమక్షంలో దేవాదుల రివ్యూ సమావేశం జరిగినప్పుడు చలివాగుపై ఎమ్మెల్యే సత్యనారాయణ రావు నోరు ఎందుకు మెదపలేరు అని అన్నారు. చలి వాగు క్రింద పంట పొలాలు ఎండిపోతుంటే ఎమ్మెల్యే మౌనవహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పనికి ఆహార పథకంలో కూలీల కందాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టించిన చరిత్ర మీ కాంగ్రెస్ ఎమ్మెల్యే సత్యనారాయణ రావుది కాదా అని గుర్తు చేశారు. మా నాయకుడు మచ్చలేని నాయకుడని, ఎవరి చరిత్ర ఏంటో భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ మారేపల్లి నందం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మారేపల్లి మోహన్, టౌన్ అధ్యక్షుడు గాజె రాజేందర్, కొమ్ముల శివ, అరికెల్ల ప్రసాద్, వలుపదాస్ చంద్ర మౌళి, చల్లా శ్రీనివాస్ రెడ్డి, గడిపే విజయ్ కుమార్, రంగు మహేందర్, కరణ్ బాబు, దేవయ్య, కూతాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి కి పితృవియోగం కలిగింది.నూకల శ్రీ రంగారెడ్డి తండ్రి నూకల శ్రీనివాసరెడ్డి(84) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని వారి స్వగృహంలో మంగళవారం పరమపదించారు.విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, మానుకోట ఎంపీ బలరాం నాయక్ బుధవారం హైదరాబాదులో శ్రీనివాస్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నూకల శ్రీ రంగారెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి వెంట మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి,జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, మండల నాయకులు కొంపెల్లి సురేందర్ రెడ్డి,పెండ్లి శ్రీనివాసరెడ్డి,రామ సహాయం రఘునందన్ రెడ్డి, తదితరులున్నారు.

# త్యాగ గనుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

## బాపూజీ ఆశయాలను కొనసాగించాలని పిలుపు








### జిల్లా ప్రధాన కార్యదర్శిని సన్మానించిన పద్మశాలి నాయకులు

శాయంపేట, మార్చి 13, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో గురువారం అఖిల భారత పద్మశాలి సంఘ సమావేశం గ్రామ శాఖ అధ్యక్షులు బాసాని ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా అఖిలభారత పద్మశాలి సంఘ రాష్టం ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైద్యం రాజగోపాల్, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత పద్మశాలి సంఘాన్ని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 1921లో స్థాపించాడని, అప్పటినుండి అనేక ఉప శాఖలుగా ఏర్పడి సహకార సంఘాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించిన త్యాగదనుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. రాష్టంలో 50 సంవత్సరాలు నిండినచేనేత కార్మికులకు ఆసరా పెన్షన్, అర్హులైన ప్రతి ఒక్కరికి అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. చేనేత సంఘాలలో పనిచేసే కార్మికులకు జియో ట్యాగింగ్ తో సంబంధం లేకుండా ప్రతి కార్మికునికి వైద్య సదుపాయాలు, అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని, కార్మికులకు ప్రభుత్వం కల్పించే బీమా సౌకర్యాన్ని అందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంగా ఉన్నప్పుడు ప్రత్యేక తెలంగాణ రాష్టం కొరకు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవిని అలవోకగా వదులుకున్నాడని, అంతటి త్యాగ గనుడిని నిత్యం స్మరించుకుంటూ బాపూజీ బాటలో మన పద్మశాలి నాయకులు, యువకులు కలిసిమెలిసి ఐక్యంగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి మండల కన్వీనర్ గా సాంబయ్య, కన్వీనర్ గా వడ్డేపల్లి శ్రీనివాస్, బాసాని సాయి తేజను నియమించినట్లుగా రాష్ట్ర నాయకులు తెలియజేశారు. అనంతరం శాయంపేట మండల కేంద్రానికి చెందిన దిడ్డి రమేష్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పద్మశాలి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ప్రభాకర్, చేనేత సంఘ చైర్మన్ మామిడి శంకర్ లింగం,డైరెక్టర్లు బూర లక్ష్మీనారాయణ, దిడ్డి ప్రభాకర్, రంగు ఆనందం, పద్మశాలి నాయకులు బాసని రవి, మార్కండేయ, చిందం రవి, వలపదాస్ చంద్రమౌళి, రాము, బత్తుల శ్రీధర్,కడారి చంద్రమౌళి, వనం దేవరాజు, భాసాని వెంకటపతి, గోరంటల ప్రశాంత్, గొట్టుముక్కల రమేష్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

### ఆప్యాయత, ప్రేమ, సంతోషాల హరివిల్లు హెూలీ రాష్ట్ర ప్రజలందరికీ హెూలీ పండగ శుభాకాంక్షలు రాష్ట్ర యువజన నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్




దేవరుప్పుల మార్చి 13 మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర యువజన నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు. హెూలీ పండుగ ప్రజల మధ్య ప్రేమ, ఐక్యత, సోదరభావాన్ని పెంపొదిస్తుందని, ఈ హెూలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు

## నూతన సిసి రోడ్డు పనులను పరిశీలించిన ఎంపీడీవో..ఎంపీవో..



పరకాల రూరల్ మార్చి 13 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం నాగారం గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈజీఎస్ ద్వారా నూతన సిసి రోడ్డు నిర్మాణ నిర్మాణ పనులను ప్రారంభించడంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మండల పంచాయతీ అధికారి విమల పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటుచేసిన నర్సరీ పనులను పరిశీలించి నర్సరీ బాగుంది అంటూ పంచాయతీ కార్యదర్శిని మరియు ఫీల్డ్ అసిస్టెంట్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్. ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం కోమల. కారోబార్ శ్రీనివాస్ మరియు వనసేవక్ కుక్కల సమ్మయ్య. తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులోఉంటా



## ..మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

## పార్టీ ముఖ్య కార్యకర్తలతో

## సమావేశమైన మాజీ ఎమ్మెల్యే......

## ఉమ్మడి జిల్లా భారీ బహిరంగ

## సభను జయప్రదం చేయాలి....

నెల్లికుదురు మార్చి13 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనికార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటాననిమహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలోమండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలోముఖ్య కార్యకర్తల సమావేశాన్నిమాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ నిర్వహించి,బిఆర్ఎస్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పడిన నాటినుండి ప్రజలకుజరిగిన అభివృద్ధి ఏమీ లేదనిరైతు భరోసా లేదని,ఇచ్చిన హామీలుమర్చిపోయారని,రైతులకు నీరందించడంలో విఫలమయ్యారని ఎద్దేవాచేశారు.అతి త్వరలోనే కాంగ్రెస్ని పెద్దదించడంఖాయమని అన్నారు.మండలంలోనికార్యకర్తలకు నాయకులకు ఏ అవసరం ఉన్న అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు నాయకులకు మధ్య ఎటువంటి అపోహలకు తావు ఇవ్వకుండా ఏకతాటిగా కాంగ్రెస్ ని ఓడించడంలో ముందుండాలనిఅన్నారు.ఏప్రిల్ 27నఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేయ భారీ బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో,పిఎసిఎస్ చైర్మన్ గుండ వెంకన్న, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి,మాజీ జెడ్పిటిసిమేకపోతుల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీల ఫోరం మండలఅధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్,మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు భీముడు,మాజీ మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుపరిపాటి వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెన్నకుల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి,నాయకులు పులి రామచంద్రు,ఎండి రహమాన్,వీర గాని మల్లేశం,బిక్కు నాయక్,హెచ్ అశ్విన్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధార్థ స్కూల్ లో

## హెూలీ పండుగ వేడుకలు.




చెన్నారావుపేట 13,మేజర్ న్యూస్ (సూర్య ):చెన్నారావుపేట. మండలం సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో ముందస్తుగా హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రంగులను చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రంగుల హెూలీ పండుగ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జున్నుతుల కవిత, కు%శీ%డె రోజా, బొజ్జ స్వప్న , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన

## ఇమాన్యుయల్ రాజ్..



స్టేషన్ ఘనపూర్, మార్చి13,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి కొమ్మూరి సత్తమ్మ అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర తనయుడు యువ నాయకుడుసింగపురం ఇమాన్యుయల్ రాజ్ ప్రతాప్ రెడ్డి స్వగ్రామం మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామానికి చేరుకొని సత్తమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం ప్రతాపరెడ్డిని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు బాలరాజు ,ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ సింగపురం నాగయ్య ,ఎంపిటిసిల మండల మాజీ అధ్యక్షుడు సింగపురం దయాకర్ , మహిళ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక, మండల కార్యదర్శి పద్మ,మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మణి,దిమగోని పవన్ , ఉప్పరి గణేష్ , చేపూరి శేఖర్ , సింగపురం ప్రతిష్ , కరేలి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుగులు

## వెంకటేశ్వర స్వామి రథోత్సవం...



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్) మార్చి13,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలో శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారినిమంగలవాద్యాలు కోలాటాలు,డిజేలతో ఊరేగించారు.ఈసందర్భంగా భక్తులు పరవశించి నృత్యాలు చేశారు. వీధి వీధిన గోవిందుని నామస్మరణతో మారు మ్రోగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,ఈవో లక్ష్మీ ప్రసన్న, ధర్మకర్తలమండలి సభ్యులు,అర్చకులు జీడికంటి వరుణకుమారచార్యులు జీడికంటి సంతోష్ కుమారచార్యులుఆరుట్ల రఘునాథచార్యులుదూపానకుంట సందీప్ కుమారచార్యులుజీడికంటి సాయికుమారాచార్యులుఏడవల్లి హరీకుమారాచార్యులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు,జూనియర్ అసిస్టెంట్ కె. మోహన్,అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు,కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది వీరన్న తదితరులు పాల్గొన్నారు.